జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 24 విశాఖపట్నం శనివారం 16 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00




# మూడు జిల్లాల్లో కొత్త బంగారు గనులు..

## నెల్లూరు, కర్నూలు, అనంతపురంలో నిక్షేపాలు



అమరావతి : రాష్ట్రంలో బంగారం, దాని అనుబంధ ఖనిజాల తవ్వకాల కోసం గనులు కేటాయించాలని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) దరఖాస్తు చేసుకుంది. నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఈ గనులు ఉన్నాయని గుర్తించారట. అక్కడ గనుల బ్లాకుల్ని కేటాయించాలని కోరినట్లు ఎన్ఎండీసీ తన వార్షిక నివేదికలో తెలిపింది. కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని పెరవలి, బేతపల్లితో పాటుగా చిత్తూరు జిల్లా రాజగొల్లపల్లి, నెల్లూరు జిల్లా కోనేటిరాజుపాలెం గనుల బ్లాకులను కేటాయించాలని కోరినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని గనుల్లో బంగారంతో పాటుగా అనుబంధ ఖనిజాలను తవ్వుకునే అవకాశం కల్పించాలని కూడా ఆలేఖలో కోరినట్లు సమాచారం. ఈగనులకు సంబంధించి ఎన్ఎండీసీ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఇప్పటికే మధ్యప్రదేశ్, కర్ణాటలో బంగారం, వజ్రాల గనుల్ని ఎన్ఎండీసీ నిర్వహిస్తోంది. తాజాగా ఏపీలో కూడా బంగారం గనులు తవ్వేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

**ఇప్పటికే ఇ-వేలంలో పాల్గొన్న ఎన్ఎండీసీ**

ఎన్ఎండీసీ చిత్తూరు జిల్లాలో ఇప్పటికే బంగారం గనిని నిర్వహించేందుకు ఈ-వేలంలో కూడా పాల్గొంది. చిగర్గుంట-బైసంతానం బంగారం గనిని నిర్వహించేందుకు ప్రిఫర్డ్ బిడ్డర్‌గా రంగంలోకి దిగింది. ఇప్పటికే రెండు దఫాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.2.48 కోట్లు చెల్లించింది. అలాగే రూ.12.39 కోట్లకు బ్యాంక్ గ్యారెంటీ-లను సమర్పించింది. చిత్తూరు జిల్లా చిగరుకుంట బైసంతానం గనిలో త్వరలోనే తవ్వకాలు ప్రారంభించేందుకు సిద్ధమౌతోంది. ఈక్రమంలోనే ఇప్పుడు నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో కొత్త గనులను దక్కించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. మరోవైపు ఎన్ఎండీసీ బంగారు గనుల తవ్వకాల కోసం దాదాపు రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఇనుప ఖనిజం ఉత్పత్తి, రవాణాను అధిక మొత్తంలో నిర్వహించేందుకు వీలుగా రవాణా, పంపిణీ సదుపాయాలను ఎన్ఎండీసీ లిమిటెడ్ విస్తరిస్తోంది. అందుకే బైలదిలా నాగర్నార్ స్లర్రీ పైపన్ను విశాఖ పట్నం వరకూ పొడిగించాలని నిర్ణయించారు. చిత్తూరు జిల్లాలోని గనిలో 1.83 మిలియన్ టన్నుల ఖనిజం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రతి టన్నుకు 5.15 గ్రాముల బంగారం ఉన్నట్లు అంచనా వేశారని సమాచారం.

**కర్నూలు జిల్లాలో బంగారం శుద్ధి పరిశ్రమ.. దేశంలోనే తొలిసారి..**

కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని జొన్నగిరిలో రూ.200 కోట్లతో బంగారం శుద్ధి పరిశ్రమ ఏర్పాటు కానుంది. దేశంలోకెల్లా తొలిసారి ప్రయివేట్ సంస్థ ఆధ్వర్యంలో ఇక్కడ బంగారం తవ్వకాలు జరగనున్నాయి. రోజుకు 1500 టన్నుల ముడి ఖనిజాన్ని శుద్ధి చేసే సామర్థ్యంతో జొన్నగిరిలో శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# పేదవారికి మంచి జరగాలన్నదే మా ఆలోచన

## రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించిన జగన్








స్పెషల్ కరస్పాండెంట్

విజయనగరం: ఈ రోజు దేవుడి దయతో మంచి కార్యక్రమం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం. అందులో 5 మెడికల్ కాలేజీలలో ఇవాళ విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారు. ఈ మెడికల్ కాలేజీల నుంచి మీరు నేర్చుకునే చదువు ద్వారా మీకు వచ్చే శిక్షణ, ఆ తర్వాత మీరు చేసే సేవ ద్వారా రాబోయే రోజుల్లో మీరందరూ మంచి పేరు తెచ్చుకుని గొప్ప వైద్యులుగా, గొప్ప మనుషులుగా ఎదుగుతారని మనసారా ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఐ విష్ యూ ఆల్ ది వెరీ బెస్ట్ అని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇవాళ 17 మెడికల్ కాలేజీ పనులు మొదలుపెడితే అందులో 5 మెడికల్ కాలేజీలు విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో మనం మొదలుపెట్టిన కార్యక్రమాలు వేగంగా పూర్తి అయితే ఇవాళ తొలి ఏడాది ప్రవేశాలు కూడా జరుపుకున్నాయి. మనం చేస్తున్న ఈ కార్యక్రమాలలో 5 మెడికల్ కాలేజీలతో పాటు వచ్చే ఏడాది మరో 5 కాలేజీలను కూడా అడ్మిషన్ స్థాయిలోకి తీసుకువచ్చే కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఆ మరుసటి ఏడాది మరో 7 కాలేజీలు కూడా అందుబాటులోకి వస్తాయని, మొత్తంగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**టెరిషరీ కేర్ సేవలే లక్ష్యంగా..** ప్రతి పార్లమెంటును ఒక జిల్లాగా చేయడమే కాకుండా ప్రతి పార్లమెంటు స్థాయిలోనూ ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని. దీనివల్ల టెరిషరీ కేర్ సేవలును ప్రతి పార్లమెంటు స్థాయిలోకి తీసుకునిపోగలుగుతామని సియం చెప్పారు. **(మిగతా 2లో..)**

# చంద్రబాబుకు అందుతున్న సేవలు పేదవాడికి ఎందుకు అందట్లేదు..?

## పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): చంద్రబాబుకు గత కొన్ని రోజులుగా అవినీతి విషయంలో అరెస్ట్ కు ముందు నుండి అందుతున్న సేవలు పేదవాడికి ఎందుకు అందట్లేదని ప్రశ్నించారు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ ప్రక్రియ ను ప్రజలందరు గమనించారని, ఆయనను అరెస్ట్ చేయాల్సిన ఒకానొక సమయంలో హెలికాప్టర్ ద్వారా తరలించడానికి ఆలోచన చేశారని, అది సామాన్యుడి, పేద వాడి విషయంలో జరుగుతుందా అని ప్రశ్నించారు. కోర్టు ముందు 24 గంటల వ్యవధి లోనే ప్రవేశ పెట్టారని,ప్రతీ పేద వాడి విషయంలో కూడా అలా జరిగితే బావుండేది అన్నారు. న్యాయం అనేది పేద వాడికి ఒకలా మాజీ ముఖ్యమంత్రికి ఒకలా ఉండదని రాజ్యాంగం చెపుతుందని, చట్టం, న్యాయం ముందు అందరు సమానులే అన్న విషయం మరువొద్దన్నారు. పార్స్ ఆధ్వర్యంలో రానున్న పార్టీ అందరికి సమన్యాయం జరిగేలా చూసేలా పార్స్ నేషనల్ కన్వీనర్ గా తాను ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్స్ ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీకి అండగా నిలిచి బహుజన రాజ్యాధికారం సాధించేందుకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.

## మరింత పారదర్శకంగా న్యాయమూర్తుల నియామక ప్రక్రియ : జస్టిస్ డీవై చంద్రచూడ్



న్యూఢిల్లీ : న్యాయమూర్తుల నియామక ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ శుక్రవారం పేర్కొన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల నియామకానికి సంబంధించి నిర్దేశిత ప్రమాణాలను రూపొందిస్తామని చెప్పారు. నియామకాలకు అర్హులైన దేశంలోనే అత్యున్నత న్యాయమూర్తులను మదింపు చేసేందుకు విస్తృత ప్రాతిపదికన సెంటర్ ఫర్ ప్లానింగ్ అండ్ రీసెర్చి కసరత్తు సాగిస్తోందని సీజేఐ తెలిపారు.

# విద్యార్థులు ఆందోళనలకు దిగకుండా ముందస్తు కట్టడి చర్యలు



విజయవాడ: విజయవాడలోని వివిధ కళాశాలల్లో పోలీసులు జులుం ప్రదర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ విద్యార్థులు నిరసన చేస్తారేమోనన్న ఉద్దేశంతో పోలీసులు కళాశాలలను బలవంతంగా ఖాళీ చేయించారు. నగరంలోని సిద్దార్థ, పీవీపీ ఇంజినీరింగ్ కళాశాలల్లోకి పెద్ద ఎత్తున పోలీసులు వెళ్లారు. తరగతులు సస్పెండ్ చేయించి కళాశాలలకు సెలవు ఇప్పించారు. కళాశాలలో ఎవరూ ఉండకూడదంటూ విద్యార్థులను బయటకి పంపించారు. చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని విద్యార్థులు వాట్సాప్‌ల్లో మెసేజ్‌లు పెట్టుకున్నారు. మద్దతిచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులు ఆందోళన చేస్తున్న విధంగానే తమ కార్యక్రమాలు ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయం పోలీసుల దఅష్టికి వెళ్లడంతో విద్యార్థులు ఆందోళనలకు దిగకుండా ముందస్తు కట్టడి చర్యలు తీసుకున్నారు. కళాశాలల్లో భారీగా మోహరించి, బలవంతంగా తరగతులను రద్దు చేయించారు. అంతేకాకుండా కళాశాలలకు సెలవు ఇప్పించాలని యాజమాన్యంపై ఒత్తిడి చేశారు. దీనిపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను చదువుకోనీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు.

# మణిపూర్ హింసాకాండలో 175 మంది మృతి



ఇంఫాల్ : మణిపూర్ హింసాకాండలో ఇప్పటివరకు 175 మంది మరణించగా, 1,108 మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. సుమారు 33 మంది అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై కొన్ని కీలక గణాంకాలను పోలీసులు విడుదల చేశారు. 175 మందిలో ఇప్పటికీ గుర్తించని 96 మృతదేహాలు మార్చురీలో ఉన్నట్లు చెప్పారు. మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా హింసాత్మక పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. నివేదిక ప్రకారం.. ఈ హింసలో కనీసం 5,172 అగ్ని ప్రమాద ఘటనలు జరిగాయి. వాటిలో 4,786 నివాసాలు, 386 మతపరమైన ప్రదేశాలు (254 చర్చిలు, 132 దేవాలయాలు) అల్లరి మూకలు నిప్పు పెట్టాయి. హింస ప్రారంభమైనప్పటి నుండి రాష్ట్ర ఆయుధగారం నుండి 5,668 ఆయుధాలు లూటీకి గురయ్యాయని, వాటిలో 1,329 ఆయుధాలను భద్రతా బలగాలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయని అన్నారు.



## ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతులమీదుగా నూతన రేషన్ కార్డుల పంపిణీ



విజయవాడ: అర్హులైన పేదలందరికీ తెల్లరేషన్ కార్డుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 31 వ డివిజన్ ముత్యాలంపాడులో శుక్రవారం జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యంతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. గతంలో రేషన్ కార్డు పొందాలంటే ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని గుర్తుచేశారు. కానీ ఈ ప్రభుత్వంలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని.. ప్రతి 6 నెలలకోసారి కొత్త కార్డులను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. సెంట్రల్ నియోజకవర్గంలో 78,215 తెల్ల రేషన్ కార్డుదారులు ఉండగా.. గడిచిన నాలుగేళ్లలో 8,258 మందికి కొత్తగా కార్డులు జారీ చేసినట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఈ ఒక్క ఏడాదిలోనే 1,146 నూతన కార్డులు మంజూరు చేయగా.. డివిజన్ లో 41 కొత్త కార్డులు ఉన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీరంతా కార్డులను సద్వినియోగపరచుకుని పిల్లల చదువులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. అలాగే ఈ కుటుంబాలకు ప్రతినెలా క్రమంతప్పకుండా 52 రేషన్ వాహనాల ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు. కోవిద్ కష్టకాలంలోనూ సెంట్రల్లోని కార్డుదారులకు ప్రతినెలా 616.5 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిందని మల్లాది విష్ణు గుర్తుచేశారు. ఇంటి వద్దకు సరుకులు సరఫరా చేయడమే కాకుండా.. 6 నెలల పాటు కందిపప్పు, శనగలను ప్రతినెలా ఉచితంగా జగనన్న ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్రంలో బీపీఎల్ కు దిగువున కోటి 54 లక్షల కుటుంబాలు ఉంటే.. 89 లక్షల కార్డుదారులకు మాత్రమే కేంద్రం బియ్యం కేటాయిస్తోందని మల్లాది విష్ణు అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 56 లక్షల కార్డుదారులకు బియ్యం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదనే ఆలోచనతో ప్రతి ఏడాది రూ. 3వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఖర్చు చేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలియజేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నూతన కార్డులను పంపిణీ చేశారు.

## కృష్ణా జిల్లా మహిళలే షీరో కిరీటం

**సినీ రంగ ప్రముఖుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా షీరో అవార్డ్స్**



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి సెప్టెంబర్ 15 : కొన్ని సంస్థల లక్ష్యం వ్యాపారం - లాభాలు అయితే మరికొన్ని సంస్థల లక్ష్యం సేవతో కూడుకొన్న వ్యాపారం. ఈ రెండో కోవకు చెందినదే షీరో హోమ్ ఫుడ్. మూడు సంవత్సరాల క్రితం కరోనా మహమ్మారితో విలవిలలాడిన పేద మధ్యతరగతి వారికి ఓ స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో 2000 సంవత్సరంలో ఓ చిన్న గదిలో పురుడు పోసుకున్న షీరో హోమ్ ఫుడ్ సంస్థ నేడు దక్షిణాది రాష్ట్రాలలో రెండు వేలకు పైబడి కుటుంబాలకు ఉపాధిని అందిస్తోంది. ఓ మహిళ తన ఇంటిలోని వంటగది నుండే వ్యాపారాన్ని ప్రారంభించి తాను చేసిన ఇంటి వంటలను ఆన్ లైన్ ద్వారా విక్రయించుటయే ఈ బిజినెస్ మోడల్. తాను నిత్యం వండే పప్పు పచ్చడి సాంబార్ లనే ఓ ఫార్ములాతో ఒకే రంగు ఒకే రుచి ఒకే చిక్కదనం ఉండేలా ఉచిత శిక్షణను పొంది దానికి సంస్థ అందించే సాంకేతిక పరిజ్ఞానం మరియు ప్రమోషన్ తో ఆర్డర్ లు పొంది నిర్ణీత సమయంలో రుచికరమైన ఆహార పదార్థాలను తయారు చేసి అందివ్వడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ తమ కుటుంబానికి అండగా నిలవాలన్న ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్న షీరో హోమ్ ఫుడ్ అత్యంత ప్రతిభను కనబరిచిన మహిళను షీరో కిరీటం తో సత్కరించే ఉద్దేశంతో ప్రతి ఏడాది షీరో అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దక్షిణాది 5 రాష్ట్రాల మహిళలు పోటీ పడగా , ఈ ఏడాది షీరో కిరీటం తెలుగు మహిళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన సునీత ప్రసాద్ మాలెంపాటి కు దక్కింది. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే మూడు వందల మహిళలకు ఉపాధి అందిస్తున్నామని, రాబోయే ఐదు సంవత్సరాలలో పది వేల తెలుగు మహిళలకు ఈ అవకాశం కల్పించనున్నామని తెలుగు రాష్ట్రాల ప్రతినిధి సువర్ణ దేవి పాకలపాటి పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డ్ ఈసారి తెలుగు రాష్ట్రానికి చెందిన మహిళకు దక్కడం తెలుగు మహిళలు అందరికి గర్వకారణం అని సినీ నటి ఆమని తెలిపారు.

## బూర్గుల రామకృష్ణారావు సేవలు ఎనలేనివి: కరాలపాటీ జానీ



దాచేపల్లి ప్రజా పాలన న్యూస్ : హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికైన బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లి నగర పంచాయతీలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ మాట్లాడుతూ బూర్గుల రామకృష్ణారావు మహబూబ్నగర్ జిల్లా పడకల్ గ్రామంలో జన్మించారు అని, ఈయన గొప్ప రచయితని బహు భాషా కోవిదుడు స్వతంత్ర ఉద్యమ నాయకుడు కేరళ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు గవర్నర్గా పనిచేశారు అన్నారు: ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ సైదా, శేఖర్ ,డేవిడ్ రాజ్, ఇంద్ర ,షేక్ షౌకత్ అలీ, శివ మరియు రాజు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# పేదవారికి మంచి జరగాలన్నదే మా ఆలోచన

(మొదటి పేజీ తరువాయి)

టెరిషరీ కేర్ పెరగడం వల్ల ప్రజలకు మంచి జరుగుతుంది. ఇది ఒక ఎత్తయితే వేల మంది పిల్లలను మంచి డాక్టర్లుగా తయారు చేసే గొప్ప ఇన్స్టిట్యూషన్స్‌ను కూడా రాష్ట్రంలో క్రియేట్ చేయగలుగుతున్నామని ఆయన తెలిపారు. స్వతంత్రం వచ్చిన తర్వాత మన రాష్ట్రంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు 11 మాత్రమే ఉన్నాయని

అటువంటిది కేవలం ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దేవుడి దయతో 13 జిల్లాలను 26 జిల్లాలుగా డీసెంట్రలైజ్ చేయగలిగామని ఆయన పేర్కొన్నారు. అది కాకుండా మరో 17 మెడికల్ కాలేజీలను కలిపి 28 మెడికల్ కాలేజీలు ఏర్పాటు దిశగా అడుగులు వేగంగా వేస్తున్నామని సియం వివరించారు.

**రూ. 8,480 కోట్లఖర్చుతో 17 కొత్త మెడికల్ కాలేజీలు** ఈ 17 మెడికల్ కాలేజీలను కట్టడానికి దాదాపు రూ. 8,480 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఈ కాలేజీల వల్ల కొత్తగా మరో 2,250 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా అందుబాటులోకి రానున్నాయని. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉన్న మొత్తం ఎంబీబీఎస్ సీట్లు 2,185 అవైలబుల్‌గా ఉంటే, ఈ 17 మెడికల్ కాలేజీలు రావడంతో ఈ ఎంబీబీఎస్ సీట్లు ఏకంగా 4,735కు పెరుగుతాయని ఆయన తెలిపారు.

**జీరో వేకెన్సీ పాలసీ...**

కేవలం మౌలిక సదుపాయాల కల్పన ఒక్కటే కాకుండా, జీరో వేకెన్సీ పాలసీ తీసుకుని ఖాళీలన్నింటినీ భర్తీ చేయడం వల్ల ఈ ఒక్క సంవత్సరంలోనే దాదాపు 609 కొత్త పీజీ సీట్లు అందుబాటులోకి రాగలిగాయని సియం తెలిపారు. ఈ 17 మెడికల్ కాలేజీలు పూర్తయిన వెంటనే భవిష్యత్తులో మరో 2,737 పీజీ సీట్లు కూడా వీటి ద్వారా అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.

5 కాలేజీల్లో 750 సీట్లు ఈరోజు ప్రారంభం అవుతున్న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల ఈ 5 మెడికల్ కాలేజీల్లో దాదాపు 750 ఎంబీబీఎస్ సీట్లతో పిల్లలు డాక్టర్లు కాబోతున్నారు. అదే విధంగా రానున్న సంవత్సరం పాడేరు, పులివెందుల, మార్కాపురం, మదనపల్లె, ఆదోని లాంటి వెనుకబడిన ప్రాంతాల్లో కూడా మెడికల్ కాలేజీలు వస్తున్నాయి. 2024-25లో మరో 750 మెడికల్ సీట్లు వస్తాయి. ఆ తర్వాత గిరిజన మరియు సుదూరంగా ఉన్న ప్రాంతాల్లో ఏరియాల్లో టెరిషరీ కేర్ దొరకడం కష్టం అనే పరిస్తితి ఉన్న పార్వతీపురం, నర్సీపట్నం లాంటి చోట్ల కూడా 2025-26లో మెడికల్ కాలేజీలు రాబోతున్నాయి. దాదాపుగా ఆ 7 మెడికల్ కాలేజీలలో కూడా 1050 సీట్లు అందుబాటులోకి రానున్నాయని సియం పేర్కొన్నారు. ఈ ఎంబీబీఎస్, పీజీ మెడికల్ కాలేజీల్లో సీట్లు మాత్రమే కాకుండా గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలను డెవలప్ చేస్తున్నాం. 2019 వరకు దాదాపు 1090 నర్సింగ్‌సీట్లు ఉంటే ఇప్పుడు మనం మరో 18 నర్సింగ్ కాలేజీలను తీసుకొస్తున్నాం. వీటి ద్వారా మరో 1200 నర్సింగ్ సీట్లు అందుబాటులోకి వస్తున్నాయి. మొత్తంగా 2290 నర్సింగ్‌సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు ఇప్పటికే ఉన్న 11 మెడికల్ కాలేజీలకు సంబంధించి ప్రతి కాలేజీలోనూ ఎన్ఏబీహెచ్, ఎన్ఎంసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కాలేజీలను అన్నింటినీ నాడు-నేడు ద్వారా అప్‌గ్రేడ్ చేస్తున్నాం. ఈ 11 మెడికల్ కాలేజీల్లో నాడు-నేడు కార్యక్రమాలు అన్నింటి మీద దాదాపు రూ. 3,820 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. మన నాలుగేళ్ల పరిపాలనలో గమనించినట్లయితే ఒక ప్రణాళికాబద్ధంగా గ్రామ స్థాయి నుంచి మార్పులు తీసుకొస్తున్నాం. ఒకపక్క క్యూరేటివ్ ట్రీట్‌మెంట్ ఎంత అవసరమో, ప్రివెంటివ్ కేర్ కూడా అంతే అవసరం. ప్రివెంటివ్ కేర్‌లో కూడా దేశానికే మార్గదర్శకంగా నిలబడే విధంగా అడుగులు పడటం జరిగింది. ఇందులో ఏ రకమైన మార్పులు తెచ్చామో చూస్తే ఇవాళ ప్రివెంటివ్ కేర్‌లో ఎప్పుడూ చూడని అడుగులు పడ్డాయి. దాదాపు 10,032 విలేజ్ క్లినిక్స్ ఏర్పాటయ్యాయి. ఆ విలేజ్ క్లినిక్స్‌లో సీహెచ్‌వో, ఏఎన్ఎం, ఆశా వర్కర్ ఉంటారు. గ్రామస్థాయిలో 105 రకాల మందులు అక్కడ ఇవ్వడం జరుగుతుంది. 14 రకాల డయోగ్నస్టిక్ టెస్టులు చేస్తారు.

పట్టణ ప్రాంతాలకు సంబంధించి మరో 542 అర్బన్ క్లినిక్స్ తీసుకొచ్చాం. ఈ విలేజ్ క్లినిక్స్‌ను ప్రివెంటివ్ కేర్ దిశగా అడుగులు వేయిస్తున్నాం. ప్రతి మండలానికీ కనీసం 2 పీహెచ్‌సీలు ఉండేటట్టుగా చేశాం. ఒక్కో పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉండేట్లు చేస్తున్నాం. ప్రతి మండలంలోనూ నలుగురు డాక్టర్లు, ప్రతి పీహెచ్‌సీలోనూ ఒక 104 వాహనం ఉండేట్లు చేస్తున్నాం. ఈ నలుగు డాక్టర్లు ప్రతి నెలా గ్రామానికి 2 సార్లు వెళ్లేటట్లు చేస్తున్నాం. ఒక డాక్టరు పీహెచ్‌సీలో ఉంటే మరో డాక్టరు గ్రామాలకు వెళ్తారు. దీని వల్ల 6 నెలల్లో ఎవరికి ఏ రోగముంది, ఎవరికి బీపీ, షుగర్, ఏ రకమైన ప్రాబ్లమ్స్ ఉన్నాయని పూర్తిగా చెప్పే ఒక ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తెచ్చాం. ఇది ప్రివెంటివ్ కేర్‌లో తీసుకున్న చాలా పెద్ద మార్పు అని సియం వివరించారు.

గవర్నమెంట్ ఆస్పత్రుల్లో మందులు తీసుకుంటే నయం కాదు అని చాలా మంది అనుకుంటారు. కానీ ఈరోజు అన్ని గవర్నమెంట్ ఆస్పత్రుల్లో డబ్ల్యూహెచ్‌వో, జీఎంపీ మందులు మాత్రమే ఆంధ్రరాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయి. లిమరింత విస్తరించిన ఆరోగ్యశ్రీలిమన ప్రభుత్వం రాకమునుపు ఆరోగ్యశ్రీ సేవలు నామమాత్రంగా ఉండేవి. గతంలో 1050 ప్రొసీజర్లు మాత్రమే ఉంటే, ఈరోజు 3,255 ప్రొసీజర్లకు విస్తరించాయి. అన్ని రకాల క్యాన్సర్ దగ్గర నుంచి మొదలు క్లియర్ ఇంప్లాంట్‌దాకా ఆరోగ్యశ్రీలో కవర్ అవుతున్నాయి. వైద్యం ఖర్చు రూ. 1000 దాటితే అది ఆరోగ్యశ్రీ పరిధిలోకి రావాలి, తేవాలన్న తపన, తాపత్రయంతో ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరిస్తున్నామని ఆయన తెలిపారు. గతంలో ఆరోగ్యశ్రీ ఎంపానెల్ 900 హాస్పిటల్స్ ఉంటే, ఈరోజు 2285కు విస్తరించాయి. గతంలో ఆరోగ్యశ్రీ బడ్జెట్ రూ. 1100 కోట్లు కూడా లేని పరిస్థితి ఉంటే, ఈరోజు రూ. 3,600 కోట్లకు అందుతోంది. గతంలో ఎన్నడూ చూడని విధంగా ప్రతి మండలానికి ఒక 108, రెండు 104 వాహనాలు ఉండేట్లుగా దాదాపు 1,514 కొత్త వాహనాలు కొనుగోలు చేశాం. తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో కూడా కలుపుకుంటే 2,204 అంబులెన్స్ వాహనాలు రాష్ట్రంలో తిరుగుతున్నాయి. ఇలా ఏ రాష్ట్రంలోనూ తిరగడం లేదు అని ఆయన చెప్పారు.

మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మనం రిక్రూట్ చేసిన హెల్త్ డిపార్ట్ మెంట్ స్టాఫ్ 53,126 మంది అని సియం పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ప్రభుత్వాస్పత్రుల్లో నర్సుల పోస్టుల్లో వేకెన్సీ 27 శాతం ఉంటే అదే మన రాష్ట్రంలో మాత్రం జీరో. ఇప్పటి వరకు బటన్ నొక్కితే నేరుగా డీబీటీ పద్ధతిలో రూ. 2.35 లక్షల కోట్లు పేద ప్రజల ఖాతాల్లోకి నేరుగా వేయగలిగాం. ఎక్కడా లంచాలు, వివక్షకు చోటు లేకుండా చేయగలిగాం. ఇంటి తలుపు తట్టి పెన్షన్‌ను ప్రతి గడపకూ తీసుకొని పోగలిగాం. ఇంటి తలుపుతట్టి రేషన్ కార్డు, రేషన్ బియ్యం, ప్రతి గడప ముంగిటకు చేర్చగలిగామని ఆయన తెలిపారు. ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి ఇంటి స్థలం లేని వారు ఉన్నారా ? అని వెతికి, అప్లికేషన్ పెట్టించి 30 లక్షల ఇంటి స్థలాలను పేదవాళ్లకు ఇవ్వగలిగాం. అందులో వేగంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణం కూడా జరుగుతోంది. ఎవరికి ఏ సర్టిఫికెట్ కావాలన్నా ఇంటింటికీ వెళ్లి జల్లెడ పట్టి అడిగి మరీ వాళ్ల ప్రతీ అవసరాలు తీరుస్తున్నాం. మొన్నటి జగనన్న సురక్షలో 98 లక్షల సర్టిఫికెట్లు అందజేశామని ఆయన వివరించారు.

అందరికీ ఆరోగ్యం - జగనన్న ఆరోగ్య సురక్ష ఈరోజు ఈ కార్యక్రమంతో పాటు ఇదే దిశగా అడుగులు వేస్తూ ఇంకో మంచి కార్యక్రమం చేస్తున్నాం. జగనన్న ఆరోగ్య సురక్ష అని ఈరోజు ప్రారంభించాం. ప్రతి ఇంటికీ వెళ్లి జల్లెడ పట్టి ఎవరికి ఏ రకమైనా సమస్య ఉన్నా 7 రకాలు పరీక్షలు చేస్తూ ప్రతి ఇంటికి వెళ్తున్నాం. ఐదు దశలలో జరిగే ఈ కార్యక్రమంలో నాలుగో దశలో హెల్త్ క్యాంపు పెడుతున్నాం. సెప్టెంబరు 30న తొలి హెల్త్ క్యాంపు నిర్వహించబోతున్నాం. ఆ తర్వాత 45 రోజుల పాటు 45 రోజులు రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ హెల్త్‌క్యాంపులు విస్తరించి పూర్తి చేస్తాం. గ్రామం మొత్తం మ్యాపింగ్ అవుతుంది. ప్రతి ఇంట్లో ఏ రకమైన సమస్య ఉన్నా వాళ్లకు ఫ్రీగా టెస్టులు చేస్తాం. మందులు ఇవ్వబోతున్నాం. ఆ తర్వాత హ్యాండ్ హోల్డింగ్ చేయబోతున్నాం. ఇది చాలా పెద్ద మార్పు. విలేజ్ క్లినిక్స్ ద్వారా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా అడుగులు వేయబోతున్నాం. మీ అందరి సహాయ సహకారాలు రావాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. లివైద్య దేవతలులి కొన్ని మాటలు ఎప్పుడూ కూడా నా మనసుకు తడుతుంటాయి. నాట్ ఆల్ ఏంజిల్స్ హావ్ వింగ్స్, సమ్ హ్యావ్ స్టెతస్కోప్స్. కీప్ దిస్ ఇన్‌మైండ్. ఇది ఇక్కడే రాసి సంతకం కూడా పెట్టాను అని ఆయన అన్నారు. మీరందరూ యువత.

రానున్న ఐదేళ్లలో మీరు వైద్యులు కాబోతున్నారు. దేవుడి దయతో మంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులై ఇంకా మంచి డాక్టర్లు అవుతారు. ప్రజలకు మీరు చేయబోయే కార్యక్రమాలకు సంబంధించి మీ మీద చాలా ఆశలు ఉన్నాయి. ఈ మాటలను మీ మైండ్‌లో గుర్తుపెట్టుకొండి. దేశంలోనే మీరు మంచి వైద్యులుగా తయారవుతాని నేను నమ్ముతున్నాను. ఆల్ ది వెరీ బెస్ట్ టూ యూ అని సీఎం ప్రసంగం ముగించారు.

## హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: గోగులమూడి రాజు



గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి : ఈనెల 20 నుంచి 21 వరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్సీ వర్గీకరణ వద్దు.. రాజ్యాధికారం ముద్దు. హలో మాల చలో ఢిల్లీ నినాదంతో నిర్వహించే కార్యక్రమాలని విజయవంతం చేయాలని మాల మహానాడు ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం నందు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు, ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు హలో మాల చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మాల మహానాడు ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాజ్యాంగ విరుద్ధమైన సుప్రీంకోర్టు కొట్టివేసిన ఎస్సి వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకూడదని,ఈనెల 20,21 తేదీలలో జరగనున్న ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోమవరపు ప్రసాద్, గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు సరిహద్దు ఆంథోని, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సరిహద్దు ప్రవీణ్, గన్నవరం మండలం కార్యదర్శి మారుమూడి రాంబాబు, వై. సతీష్, జోజి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమీక్ష

**భద్రత, వసతుల ఏర్పాట్లపై చీఫ్ విప్, విప్ లతో చర్చించిన మంత్రి బుగ్గన**



ప్రజాపాలన, స్పెషల్ కరస్పాండెంట్: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 21వ తేదీన ప్రారంభమవనున్నట్లు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. సమావేశాల ఏర్పాట్లపై అసెంబ్లీలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ నెల 21వ తేదీ నుంచి శాసనసభ ఉదయం 9గం.లకు, శాసన మండలి సమావేశాలు 10గం.లకు ప్రారంభమవుతాయని మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సమావేశాల నిర్వహణకు సంబంధించిన అంశాలు, భద్రత, వసతుల ఏర్పాట్లు, తదితర విషయాలపై చీఫ్ విప్ , విప్ లతో చర్చించారు. అదే రోజు శాసనసభ వ్యవహారాల కమిటీ సమావేశం, ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏ అంశాలపై చర్చ జరగాలనే అంశాలపై నిర్ణయం జరుగుతుందని ఆయన తెలిపారు. శాసనసభ సమావేశాల హుందాతనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించాలని బుగ్గన తెలిపారు. గతంలో లాగానే ఈ సమావేశాలకు అధికార యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆదేశించారు. అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షలో చీఫ్ విప్ ముదునూరి నాగరాజ వర ప్రసాద రాజు, విప్ లు జంగా కృష్ణమూర్తి, కాపు రామచంద్రారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ భయం కొనసాగకూడదు..: కోనేరు నాగేంద్ర ప్రసాద్



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :పోలీస్ అండలేకుండా ఏ రాజకీయ పార్టీ నాయకుడు కూడా దౌర్జన్యం చేయలేడు. పోలీసులు అధికార రాజకీయ పార్టీ అండ వున్నవారిని కొట్టరు అన్న విధానమే సమాజంలో దౌర్జన్యానికి కారణం. పోలీస్ ప్రవర్తన మారితీరాలి. సాధారణ ప్రజల నుండి చంద్రబాబు వరకు పోలీసుల భయం ఉందంటే అది పాలకుల, పోలీస్ వైఫల్యమే. ఆదోనికి చెందిన అమ్మాయి అమెరికా లో ప్రమాదం లో చనిపోయింది. ఆమె మరణం పై ఒక పోలీస్ అధికారి చులకనగా మాట్లాడిన తీరుపై మనదేశం, అమెరికా స్పందించాయి. ఆ అధికారిని విచారణచేస్తాం అని అమెరికా అధికారులు చెప్పారు. అక్కడి పోలీసులలో బాధ్యతను మనం మెచ్చుకోవాలి... ఆచరించాలి. సెంట్రల్ జైల్లో చంద్రబాబుకు భద్రతలేదని, ఆయన్ని కొడతార, అవమానిస్తారేమోనని ప్రజలు చర్చ చేస్తున్నారంటే మన పోలీస్ పనితీరు ఎంత మారాల్సి ఉంది. లిఒక కుటుంబం నలభై ఏళ్ల గా ప్రభుత్వ భూమిని సాగుచేసుకొంటుండగా ఆ భూమి తమదని మరో కుటుంబం ఘర్షణకు దిగింది... ఘర్షణలు జరిగాయి. భూమి అనుభవం లో వున్న వారిని పోలీసులు చితక్కోట్టి, ఐదు మందిని ఆదోని సబ్ జైలు కు పంపడానికి జీపు ఎక్కించారు. జీపునుండి దూకి ఒక వ్యక్తి పారిపోయాడు. పోలీసులు కంగారుపడి రిపోర్టులు మార్చి నలుగురినే జైలుకు పంపారు. పారిపోయినవాడిని విచారిస్తే.... పోలీస్ స్టేషన్ లోనే ఇంత దారుణంగా కొడితే... సబ్ జైల్లో ఇంకెంత దారుణంగా కొడతారోనని భయపడ్డానని... తమవారిని హింసించి జైల్లో పెట్టడానికి పోలీసులు ఐదున్నర లక్షలు తీసుకొన్నారని" చెప్పాడు. ఇది మన ఎమ్మిగనూరు పోలీస్ సబ్ డివిజన్ లో జరిగింది. సాధారణ రైతు నుండి చంద్రబాబు వరకు పోలీస్ భయమే. ఈ పరిస్థితి కారణంగానే చంద్రబాబు, లోకేష్ మీటింగు లకు విపరీతంగా జనం వస్తున్నారు. పవన్ కళ్యాణ్ చెప్పినట్లు " సివిల్ వార్" రాదుకానీ ఏకపక్ష " ఓటు వార్ " వచ్చితీరుతుంది.

## జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు - మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో 3వ రిలే నిరహరదీక్షలు కోనసాగుతున్నాయి. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో గుడ్లవల్లేరు మండల నాయకులు రిలే నిరహరదీక్షలు చేస్తున్న వారికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆక్రమంగా అరెస్టు చేసినందుకు దేశవ్యాప్తాంగా జగన్‌ను విమర్శించడం జరుగుతుందన్నారు. ఆక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, వెంటనే చంద్రబాబు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సాయిన పుష్పవతి, టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారయన, సర్పంచ్ కాకర్ల సురేష్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు జగం మోహనరావు, యర్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి, మదాల సునీత, తూము పద్మజా, తదితరులు పాల్గొన్నారు

## టిడిపి నాయకుడు వెనిగండ్ల అధ్వర్యంలో 3వ రోజు కోనసాగుతున్న రిలే నిరహార దీక్షలు




గుడివాడ : టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో శుక్రవారం అయన స్వగృహం వద్ద 3వ రోజు రిలే నిరహర దీక్షలను నిర్వహించారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ చంద్రబాబు వెంటనే విడుదల చేయపోతే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతరన్నారు. ప్రజలు జగన్‌కు బుద్ధిచెబుతరన్నారు. ఈ దీక్షలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, కోదమల గంగాధర్, వేమూరి త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కావలని కుంకుమర్చన పూజలు చేసిన తెలుగు మహిళాలు



గుడివాడ : చంద్రబాబు జైలు నుండి త్వరగా బయటికి రావాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు సాయిన పుష్పవతి దంపతుల అధ్వర్యంలో కుంకుమర్చనతో ప్రతేక పూజలు చేశారు. శుక్రవారం స్థానిక గౌరిశంకర(చిన్న శివాలయం) దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అధ్వర్యంలో తెలుగు మహిళలు శివపార్వతిలకు కుంకమ్మర్చనతో ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తెలుగు మహిళ నేతలు, పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటేలో డా॥కెకెఆర్ గౌతమ్ విద్యార్థి ప్రతిభ




గుడివాడ : ఇటివల కేరళలో జరిగిన 2వ జాతీయస్థాయి కేరళ కరాటే చాంపియన్ షిప్‌లో గుడివాడ డా॥కె.కె ఆర్ గౌతమ్ హైస్కూలు విద్యార్థి జి.జశ్వంత్ కుమితే విభాగంలో తృతీయ స్థానం సాధించినట్లు శుక్రవారం గౌతమ్ హైస్కూలు ప్రిన్సిపల్స్ సత్యరామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థి జశ్వంత్‌ను పలువురు అభినించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛత పఖ్వాడా-2023' ని ప్రారంభించిన రైల్వే మంత్రిత్వ శాఖ






హైదరాబాద్: భారతీయ రైల్వేలు ఈరోజు అనగా15 సెప్టెంబర్ , 2023 న స్వచ్ఛత పఖ్వాడా ప్రారంభించింది. స్వచ్ఛత పఖ్వాడా – 2023ని రైల్వే బోర్డు చైర్‌పర్సన్ %ఉ జజుూ% శ్రీమతి జయ వర్మ సిన్హా రైల్ భవన్‌లో స్వచ్ఛతా ప్రతిజ్ఞను వీడియో కాన్ఫరెన్సింగ్ నిర్వహించడం ద్వారా నేడు ప్రారంభించారు. ఈ స్వచ్ఛతా ప్రతిజ్ఞ కార్యక్రమములో మొత్తం రైల్వే కుటుంబాలైన రైల్వే జోన్‌లు మరియు డివిజన్‌ల సీనియర్ అధికారులతో పాటు రైల్వే ఉద్యోగులతో సహా ఆందరు పాల్గొన్నారు.స్వచ్ఛతా ప్రతిజ్ఞ పరిశుభ్రత పట్ల ఒకరి నిబద్ధతపై దృష్టి సారించింది, సంవత్సరానికి వంద గంటలు పరిశుభ్రత మరియు స్వచ్ఛ భారత్ మిషన్ సందేశాన్ని ప్రచారం చేయడం కోసం స్వచ్ఛత పఖ్వాడాను 16 సెప్టెంబర్ 2023 నుండి 30 సెప్టెంబర్ 2023 వరకు పాటిస్తోంది. రైల్వే మంత్రిత్వ శాఖ దీనిని సుమో–మోటోగా నిర్ణయించి మహాత్మా గాంధీ జయంతితో ముగించాలని స్వచ్ఛత పఖ్వాడా ను అక్టోబర్ 2 వరకు పొడిగించింది. ఈ సంవత్సరం, గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు జల మంత్రిత్వ శాఖ సంయుక్త ప్రచారం శక్తి అంటే ' స్వచ్ఛతా హి సేవ ' ప్రచారం (15.09.23 నుండి 02.10.23 వరకు) కూడా జరుపుకుంటున్నారు. ఎన్.ఎచ్.ఎన్ యొక్క కార్యకలాపాలు భారతీయ రైల్వేల స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమం తో అనుసంధానించబడ్డాయి.స్వచ్ఛత పఖ్వాడా సమయంలో "స్వచ్ఛత కోసం పఖ్వాడా – 2023", కార్యకలాపాల కోసం ప్రత్యేక రోజులు కేటాయించబడ్డాయి. ఇందులో స్వచ్ఛ్ రైల్‌గడి , స్వచ్ఛ స్టేషన్, స్వచ్ఛ ఆహార్ , స్వచ్ఛ్ ట్రాక్‌లు రోజుకు ఒకటి ప్రత్యకమైన వంటి కార్యకలాపాల చేర్చబడ్డాయి. బయో–టాయిలెట్‌ల వాడకం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించడం మరియు పరిశుభ్రత అలవాట్లను పాటించడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి పి ఏ వ్యవస్థల ద్వారా డిజిటల్ మీడియా/పబ్లిక్ అనౌన్స్‌మెంట్ ద్వారా విస్తృతమైన అవగాహన ప్రచారం కూడా నిర్వహించాలని ప్రణాళిక చేయబడింది . పక్షం రోజులలో ఎక్కువ భాగస్వామ్యాన్ని మరింత ప్రభావవంతమైన ఫలితాలను నిర్ధారించడానికి , స్వచ్ఛత జల్ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతి మంత్రిత్వ శాఖకు పఖ్వాడా అవార్డులు అందించబడ్డాయి. శక్తి (నోడల్ మంత్రిత్వ శాఖ) పఖ్వాడా కాలంలో శ్రేష్ఠమైన పనితీరు కోసం ఫీల్డ్ ఫంక్షనరీలు/ అటాచ్డ్ ఆఫీస్‌లు/ సబార్డినేట్ ఆర్గనైజేషన్‌లకు అవార్డులను అందజేస్తుంది . గత సంవత్సరం స్వచ్ఛత పఖ్వాడా – 2022 అవార్డులు క్రింది జోనల్ రైల్వేలకు ఇవ్వబడ్డాయి :

1వ స్థానం: సౌత్ వెస్ట్రన్ రైల్వేబీ
2వ స్థానం: పశ్చిమ రైల్వేబీ
3వ స్థానం: ఈశాన్య రైల్వే.

భారతీయ రైల్వేలు సమూహ రవాణాకు పర్యావరణ అనుకూల సాధనంగా మరియు పరిశుభ్రమైన మరియు పచ్చటి వాతావరణాన్ని ప్రోత్సహించడంలో ఇది ఎల్లప్పుడూ ముందంజలో ఉంది. రైల్వే స్టేషన్‌లు మరియు రైళ్లలో మరియు చుట్టుపక్కల పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడం కోసం కోచ్‌లలో బయో టాయిలెట్లు, క్లీన్ ట్రాక్‌లకు దారితీసే బయో టాయిలెట్లు, బయో డిగ్రేడబుల్/ నాన్ బయో డిగ్రేడబుల్ వ్యర్థాలను వేరు చేయడం, ఘన వ్యర్థాల నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిరుత్సాహపరచడం మొదలైన అనేక కార్యక్రమాలను చేపట్టింది .

## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పులివర్తి సుధా రెడ్డి...



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, సెప్టెంబర్ 15, (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి నియోజకవర్గం, చంద్రగిరి మండలంలోని నారావారిపల్లెలో గ్రామస్తులు నారా వారి కులదైవమైన నాగాలమ్మకు సామూహిక పూజలు చేశారు. నాగాలమ్మ ఆలయం చుట్టూ నీటి దార పోస్తూ తెల్లనూలు చుట్టి చంద్రబాబు నాయుడుకి అవరోధాలు తొలగి రిమాండ్ నుంచి వెంటనే విడుదల అయ్యేవిధంగా అమ్మవారు దీవెనలు అందించాలని కోరుకున్నారు. నాగదేవతకు పుట్టలో పాలు పోసి శరణు వేడారు. రంగంపేట లో తెలుగుదేశం పార్టీ అభిమానులు దొడ్డి గంగమ్మకు పంచ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. పసుపు కుంకుమలతో, నానావిధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. తెలుగు మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి కొబ్బరికాయ కొట్టి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి ప్రార్ధనలు చేశారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మకు పొంగళ్ళు:

మూలపల్లి, భీమావరం,యల్లంపల్లి,చినరామాపురం, శేషాపురం,కందుల వారి పల్లి, నారావారిపల్లె, నారావారిపల్లి కాలనీ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తమ అది నాయకుడు చంద్రబాబు నాయుడు రిమాండ్ నుంచి త్వరగా బయటికి రావాలని చంద్రగిరిలోని శ్రీ మూలస్థాన ఎల్లమ్మకు పొంగళ్ళు తీసుకొని వూరేగింపుగా బయలుదేరారు. చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి తెలుగు మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి తాను సైతం చంద్రబాబు కోసం అంటూ నెత్తిన పొంగళ్ళు గంపపెట్టుకొని మహిళలతో కలిసి 15 కిలోమీటర్ల మేర ఊరేగింపుగా రావటం జరిగింది. డప్పుల చప్పులతో దుష్ట శిక్షణ శిష్ట రక్షణ గావించే, ముగ్గురిని కన్న మూలపుటమ్మ, కొలిచిన వారికి తోడై నిలిచే తల్లి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు దుష్టుడైన జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడాలంటూ మహిళల నినాదాలు హోరెత్తాయి.

ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ:

గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లికి అన్ని గ్రామాల మహిళలతోపాటు పులివర్తి సుధారెడ్డి పట్టు వస్త్రాల తీసుకుని వచ్చి ,ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించి, అర్చకుల ద్వారా సమర్పించారు. ఆలయ ఆవరణలో అంగళ్లు వండి, అమ్మవారికి నైవేద్యంగా అందించారు. పిండి దీపాలు వెలిగించి, నిమ్మ పండ్ల మాలతో అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. పలువురు తమ శక్తి కొలది పూజా ద్రవ్యాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## బూర్గుల రామకృష్ణారావు సేవలు ఎనలేనివి: కరాలపాటీ జానీ



దాచేపల్లి ప్రజా పాలన న్యూస్ : హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికైన బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లి నగర పంచాయతీలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ మాట్లాడుతూ బూర్గుల రామకృష్ణారావు మహబూబ్నగర్ జిల్లా పడకల్ గ్రామంలో జన్మించారు అని, ఈయన గొప్ప రచయితని బహు భాషా కోవిదుడు స్వతంత్ర ఉద్యమ నాయకుడు కేరళ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు గవర్నర్గా పనిచేశారు అన్నారు: ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ సైదా, శేఖర్ ,డేవిడ్ రాజ్, ఇంద్ర ,షేక్ షౌకత్ అలీ, శివ మరియు రాజు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మండల వైసిపి అధ్యక్షుడిగా కూరపర్తి అంజిబాబు నియామకం



చౌడేపల్లి సెప్టెంబర్ 15 ప్రజాపాలన: చౌడేపల్లి మండలం వైసిపి అధ్యక్షుడిగా చౌడేపల్లి పరిధిలోని పొదలపల్లికి చెందిన కూరపర్తి అంజిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం అధిష్టానం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కూరపర్తి అంజిబాబు తొలి నుంచి విధేయుడుగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో మండల ఎంపీపీ గా పని చేశారు. గడచిన ఎన్నికల్లో వైకాపా విజయానికి విశేషంగా కృషి చేశారని ఆయన విధేయతకు వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ సభ్యుడుగా ఆయనను నియమించారు. మండలంలో అన్ని వర్గాలను కలుపుకోని పోయె మనస్తత్వం గల కూరపర్తి అంజిబాబుకి మండల వైకాపా బాధ్యతలు అప్పగించారు. తనపై ఇంతటి పదవిని అప్పగించిన పెద్దిరెడ్డి కుటుంబానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో వైకాపాను బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో అధిక మెజార్టీతో విజయ దుందుభి మోగించేలా తన వంతు కృషి చేస్తానని నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కూరపర్తి అంజిబాబు తెలిపారు.

## జన సైనికులు టిడిపితో కలసి పనిచేస్తాం



నూజివీడు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలకు తెలుగుదేశం పార్టీతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని జనసేన నాయకులు ముత్యాల కామేష్ అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ను శుక్రువారం కలిసి జనసేన నాయకులు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల కామేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన, ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా చేస్తున్న దాడులు, అక్రమ అరెస్టులు, తదితర అంశాలపై టిడిపి తో కలిసి తాము పని చేస్తామని పేర్కొన్నారు.

bahujan bazaar బహుజన్ బజార్ bahujan bazaar
www.bahujanbazaar.in




మిత్రులందరికీ జై భీం,

మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయీ చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మి భాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికి కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజన వాధం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికి తెలుసు

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు అర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

లాభాలు

- అన్ని ప్రాంతాలు తిరుగకుండా ఇంటినుండే కొరుకున్న పుస్తకాన్ని ఇంటివద్దకు తెప్పించుకోవడం సులువవుతుంది. తద్వారా సమయం డబ్బు ఆదా అవుతుంది.
- మనవాళ్ళ బహుజన చరిత్ర తెలుసుకోవడం బహుజనాభివృద్ధికి, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలల్లో తగిన విధంగా అవగాహనకు అవకాశం ఉంటుంది.
- బహుజనులకు సంబంధించిన రచయితలు ఎవరెవరు ఎక్కడ ఉన్నారు ఏమేమి రచయినలు చేసారో సులభంగా ఒకేచోట తెలుస్తుంది.
- బహుజన రచయితలు ఆర్థికంగా బలపడటం వల్ల పరిశోధనాత్మకత అభివృద్ధి (Research and Development) సాధ్యం అవుతుంది.

ఉచితం: రూ. 1000/- తో సభ్యత్వం తీసుకున్నవారికి సంవత్సర కాలములో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ. 500/-లకు పైన కొనగోలు చేసే పుస్తకాలపై కూడా రవాణా ఖర్చులు ఉచితం.

ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి, బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె. శివ భాగ్యారావు బహుజన IRS-VRS
చైర్మన్, శ్రీ

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 16, సెప్టెంబరు 2023

## విమోచన తరువాతనే విలీనం, సమైక్యత!

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా ప్రకటించాలని, అధికారికంగా ఉత్సవాలను నిర్వహించాలని, విమోచన పోరాటాల చరిత్రను పాఠ్యాంశాలలో ఉంచాలని, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమానికి 25 సంవత్సరాలు పూర్తయ్యాయి. 1998 సెప్టెంబర్ 17 నాడు, స్వర్ణోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో, నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో గొప్ప బహిరంగ సభను ఏర్పాటు చేసి దాదాపు వంద మంది స్వాతంత్ర్య సమరయోధులను, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధులను ఎల్.కె. అద్వానీ సన్మానించారు. అందులో నారాయణరావు పవార్, వందేమాతరం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈ అంశం అందరికీ ఆమోదయోగ్యం కావాలని, అన్ని రాజకీయ పార్టీలకు వినతిపత్రాలను అందించడంలో బీజేపీ వెనుకంజ వేయలేదు. సంవత్సరాల తరబడి సెప్టెంబర్ 17 నాడు, అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని ఉదయాన్నే కలెక్టర్, పోలీసు కార్యాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, తెలంగాణాలోని అన్ని జిల్లాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి అరెస్టు అయ్యారు, వందల సంఖ్యలలో కార్యకర్తలు లాఠీ చార్జీలకు గాయాలపాలయ్యారు. ఇది సంవత్సరాల తరబడి కొనసాగింది. అయితే ఆజాదీ కా అమృతోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం విజయాన్ని సాధించింది. కేంద్ర హోంమంత్రి అధికారికంగా హైదరాబాదులో విమోచన ఉత్సవాన్ని గత సంవత్సరం నిర్వహించారు, ఈ సంవత్సరమూ నిర్వహించబోతున్నారు. రాష్ట్రప్రభుత్వం కూడా ఒకమెట్టు దిగివచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారు. అయితే పేరు మాత్రం 'జాతీయ సమైక్యతా దినం' అని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసారు. మహారాష్ట్ర, కర్ణాటకలోని హైదరాబాదు సంస్థానంలో వున్న జిల్లాలు మాత్రం విమోచనదినాన్ని ఘనంగా ఎన్నో సంవత్సరాలుగా నిర్వహించుకోవడం విశేషం. విమోచన తరువాతనే విలీనం, జాతీయ సమైక్యతలాంటి పదాలు వస్తాయి. సెప్టెంబర్ 17 నాడే కేంద్ర హోంశాఖా మాత్యులు అధికారికంగా విమోచన దినంలో పాల్గొనడం, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతీయ సమైక్యతా దినంగా ఆ ఉత్సవాలను జరపడంలాంటి వైరుధ్య విధానం అసమంజసం. అసలు ఆపరేషన్ పోలో ఎందుకు జరిగింది? హైదరాబాద్ సంస్థాన ప్రజలను నియంత నిజాం నుంచి, రజాకర్ల పాలన నుంచి విముక్తులను చేయడానికా? లేక, ప్రజలు%--%నిజాం కలిసి భారతదేశంలో విలీనం కావడానికా? నిజాం ఎందుకు లొంగిపోయాడు?... ఇలాంటి విచిత్ర ప్రశ్నలకు తావిస్తున్నారు ప్రస్తుత రాష్ట్ర పాలకులు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన 15 ఆగస్టు 1947 నాడే హైదరాబాదు సంస్థానాన్ని నిజాం భారతదేశంలో విలీనం చేస్తే అసలు సమస్యలే ఉండకపోయేది. ఆనాడు విలీనం కాలేదు కాబట్టే ఆ పదాన్ని ఇప్పుడు ఉపయోగించలేము. నిజాం భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైదరాబాదు సంస్థానం స్వతంత్ర దేశం అని, తాను రాజునని ప్రకటించుకొని భారతదేశాన్ని ధిక్కరించడమే గాక, 29 నవంబర్ 1947 నాడు చేసుకున్న స్టాండ్ స్టిల్ ఒప్పందానికి భిన్నంగా భారత కరెన్సీని హైదరాబాదు సంస్థానంలో రద్దు చేయడం, పాకిస్థానుకు 20 కోట్లు ఇస్తామని అంగీకరించడం, భారతదేశానికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిని ఆశ్రయించడం, పాకిస్థాన్ తనను గుర్తించింది కాబట్టి సిడ్నీ కాటన్ అనే ఆయుధాల అక్రమ సరఫరాదారునితో ఒప్పందాలను కుదుర్చుకొని భారతదేశానికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావటం వంటి చర్యలకు పాల్పడ్డాడు. అంతేగాక, హైదరాబాదు సంస్థానంలో ఉన్న మెజారిటీ ప్రజలపైన హింసను ప్రజ్వలింపచేసాడు. లక్షలాది రజాకార్ల సైన్యంతో ఖాసిం రజ్వీ నిజాముకు తోడై నరకాన్ని సృష్టించారు. అందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ సెప్టెంబర్ 17 నాడు యుద్ధానికి ముహూర్తం పెట్టారు. హైదరాబాదు సంస్థాన ప్రజలకు విముక్తి లభించింది. మిలిటరీ గవర్నర్ పాలన మొదలైన వెంటనే విలీనం తదితర అంశాల సంబంధించి ఇతర రాష్ట్రాల మాదిరిగా వ్యవహరించేందుకు అవకాశం కలిగించాలని నిజాం ఒక ఆదేశం జారీ చేశాడు. 1949 నవంబర్ 23న భారత రాజ్యాంగ సభ తయారు చేసిన రాజ్యాంగం హైదరాబాదు సంస్థానానికి కూడా వర్తిస్తుందని నిజాం ఒక ఫర్మానా జారీ చేసాడు. ఆ విధంగానే వర్తిస్తుందని ఒకరోజు మొదలు నిర్ణయం తీసుకొని 1950 జనవరి 26న నిజామును రాజ ప్రముఖ్‌గా నియమించారు. విలీన ప్రక్రియ అప్పుడే ముగిసింది అని ఒక వాదన. చరిత్ర పాలకుల చేతిలో మైనపు ముద్ద అవుతుంది, దానితో ఇష్టం వచ్చిన రూపాన్ని తయారు చేస్తారు. అదే చరిత్ర అని ప్రజలకు విశ్వాసాన్ని కలిగిస్తారు. జనం కూడా చరిత్రకారుల భ్రమలో పడిపోతారు. వాస్తవ చరిత్ర చెప్పినా వారు నమ్మరు. కాలానికి కనికరం లేదు, అది దేనికోసం ఆగదు కాబట్టే అవకాశం వచ్చినప్పుడు చరిత్రను సరిదిద్దటానికి ఉద్యమాలు అనివార్యం అవుతాయి. దేశ స్వాతంత్ర్య ఉద్యమం అప్పుడు పుట్టనేపుట్టని బీజేపీ ఎందుకు విమోచన ఉద్యమాన్ని చేపట్టిందని, ఆ హక్కు వారికి లేదని కొందరు వాదిస్తారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పుట్టనివారికి ఇప్పుడు జెండా వందనం చేసే హక్కు లేదని అనలేము. అందుకే చరిత్రను తిరగరాయడానికి అన్ని హక్కులతో హోంశాఖా మాత్యులు అమిత్ షా సెప్టెంబర్ 17 నాడు సికింద్రాబాదులోని పరేడు గ్రౌండ్స్‌లో అధికారికంగా నిర్వహించబడుతున్న తెలంగాణా విమోచన ఉత్సవంలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయబోతున్నారు. ఇప్పుడైనా కొందరి అనుమానాలు నివృత్తి అవుతాయి. నిజాం వ్యతిరేక ఉద్యమాల్లో రాత్రింబవళ్ళు నిరంతరంగా శ్రమించిన ఎంతోమంది అజ్ఞాత వీరులు ఈ సమాజాన్ని రక్షించారు. ఒక ఉదాహరణ వందేమాతరం రామచందర్ రావు. వీరి అసలు పేరు వావిలాల రాంచందర్ రావు. నిజాం వ్యతిరేక పోరాటంలో జైలుకు పోయిన రోజు వందేమాతరం నినాదంతో దద్దరిల్లజేశాడు. క్రూరులైన అధికారులు కొరడా దెబ్బల శిక్షను విదిస్తే ప్రతిదెబ్బకు వందేమాతరం అని నినదించాడు. అప్పటినుండి ఆయన వందేమాతరం రామచందర్ రావుగా పిలవబడుతారని వీరసావర్కర్ మహారాష్ట్రలోని పండరిపూర్‌లో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఆయన రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అతిరథ మహారథులను ఓడించాడు. ఓడినవారి పేర్లు చిరస్థాయిగా చరిత్రలో నిలిచాయి కాని, ఆయన పేరిట ఏ కాలేజి గాని, ప్రాజెక్టు గాని లేదు. నారాయణరావు పవార్ కొందరికే తెలుసు. ఆర్యసమాజ్‌లో పని చేశారు. నిరంకుశ నిజాం పాలనను అంతమొందించడానికి ఆయన పైన జగదీశ్ ఆర్య, గండయ్యలతో కలిసి బాంబు దాడి చేశాడు. అది గురి తప్పింది ఆయనను పట్టుకొని నిజాం పోలీసులు విచక్షణా రహితంగా హింసించి కేసు పెడితే మరణ శిక్ష విధించబడింది. విమోచన తరువాత విడుదల అయ్యాడు. ఒక భగత్ సింగ్ లాంటి వీరుని చరిత్ర పాలకుల నిర్లక్ష్యం వల్ల మటుమాయమయింది. గుండె నుంచి శరీరం వేరుగా ఉండడానికి వీలు లేదని, భారత్ లాంటి శరీరంలో, గుండె లాంటి హైదరాబాదు విలీనం కావాలని నినదించిన ఇమ్రోజ్ పత్రికా సంపాదకుడు షోయబుల్లా ఖాన్‌ను 1948 ఆగస్టు 21 నాడు దారుణంగా హత్యచేశారు రజాకార్లు. టాంకుబండుపైన ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని విమోచన ఉద్యమ సందర్భంగా బీజేపీ డిమాండు చేసినా ఎవరికీ పట్టకపోవడం ఎంత దారుణమో ఆజాది కా అమృతోత్సవం సందర్భంగా అందరూ ఆలోచించాలి. పైన పేర్కొన్న ముగ్గురే కాకుండా ఎంతోమంది అజ్ఞాత వీరులు కనుమరుగైపోకుండా చూడాలి.

# వీధికెక్కిన ఉద్యోగ భ్రాంతి నాటకం

బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నాడంట. నిన్న తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నిరుద్యోగ దీక్ష చేపట్టారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న బీజేపీ ప్రభుత్వం దేశంలో కనీసం పదివేల ఉద్యోగాలు కల్పించిందా. మేకిన్ ఇండియా, స్టార్ట్ ఆఫ్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్లు, ఎంఎస్ఎంఈ లు, కేంద్ర ఉద్యోగ ఉపాధి కల్పన సంస్థలు శిక్షణ సంస్థలు నిధులు లేక జీతాలు లేక వెల వెల పోతున్నాయన్న అన్న సంగతి కేంద్ర ప్రభుత్వానికి తెలియదా? యువతకు కేవలం స్విగ్గిస్ జొమాటో గో డాడీ కొరియర్ అండ్ కార్గో, అవుట్ సోర్సింగ్, సెక్యూరిటీ, టెలి కాలర్స్, ఆఫీస్‌బాయ్స్, డ్రైవర్, పెట్రోల్ పంపులోఆపరేటర్ ఉద్యోగాలు తప్ప గవర్నమెంట్ లో కొలువులు ఎండమావులే. ఇక రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పన మా పరిధిలో లేని అంశం అని ఎప్పుడో చేతులెత్తేశాయి. విశ్వవిద్యాలయాలను పటిష్ఠపరచకుండా, సాంకేతిక కళాశాలను అభివృద్ధి పరచకుండా ఉపాధి శిక్షణ సంస్థలను మెరుగుపరచకుండా ఉపాధి ఎలా లభిస్తుంది. దేశంలో పెరుగుతున్న అధిక ధరలు, నిరుద్యోగం, ప్రభుత్వ అస్తవ్యస్త నిర్ణయాలు, విభజన రాజకీయాలు, ప్రైవేటీకరణ, ఉత్పాదకత, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం, సమాజంలో సమరస్యత లోపించడం అభద్రతా భావం పై రాహుల్ గాంధీ మరియు ఇండియా కూటమి పౌరప్రజా సంఘాలతో కలసి ఫోకస్ పెడుతూ అసంఘటిత రంగాన్ని సమీకరిస్తుంటే మరోవైపు పనికిమాలిన సనాతన ధర్మం - దేశం పేరు మార్పు అంశాలు ప్రధాన అంశాలుగా మోడీ ముందుకు తీసుకెళ్తున్నాడు . కేంద్రంలో మోడీ సర్కారు తీరు పట్ల అసంతృప్తితో ఉన్న సాధారణ ప్రజలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో ప్రస్ఫుటమైనది. 2024 లోక్?సభ ఎన్నికలకు మరో కొద్ది నెలలు మాత్రమే ఉన్న తరుణంలో గరిష్ట నిరుద్యోగ రేటు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి సవాల్?గా మారాయి. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, జాబ్ మార్కెట్?లోకి వస్తున్న కోట్లాది మంది యువతకు ఉద్యోగాలను కల్పించడం బీజేపీ సర్కార్‌కు ప్రధాన చాలెంజ్?లుగా ఉన్నాయి. మరోవైపు నిరుద్యోగాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ ఎక్కువగా ఎత్తి చూపుతుంది. దీన్ని మోదీ ప్రభుత్వ వైఫల్యంగాప్రతిపక్షాలు ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. మోడీ పాలన నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతోంది. కేంద్రం అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు, ప్రయివేటీకరణ లక్ష్యంగా ప్రభుత్వ ఆస్తుల అమ్మకం, కార్పొరేట్ల ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వడం వెరసి భారత్‌లో నిరుద్యోగం ఏటికేడూ పెరిగిపోతున్నది. కార్పొరేటు ఎగవేతదారులకు లబ్ది చేకూరే విధంగా పన్నెండు లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రైటాఫ్ చేసారంటే ప్రభుత్వాలు ఎవరి ప్రయోజనం కోసం పనిచేస్తున్నాయో అర్ధమవుతుంది. ఈ సారి కూడా భారత్‌లో గతేడాది డిసెంబర్‌లో నిరుద్యోగ రేటు 8.30 శాతానికి పెరిగింది. ఇది 16 నెలల గరిష్టం కావడం గమనార్హం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి (సీఎంఐఈ) నుంచి వెలువడిన సమాచారంలో ఈ విషయం వెల్లడైంది. సీఎంఐఈ సమాచారం ప్రకారం.. భారత్‌లో నిరద్యోగ రేటు గతేడాది నవంబర్‌లో 8 శాతంగా ఉన్నది. అయితే, అది డిసెంబర్‌లో 8.30 శాతానికి పెరగడం గమనార్హం. ఇటు పట్టణ ప్రాంతాల్లోనూ నిరుద్యోగ రేటు ఆకాశాన్ని చూసింది. ఇక్కడ నిరుద్యోగ రేటు నవంబర్‌లో 8.96 శాతంగా నమోదు కాగా.. అది డిసెంబర్‌లో 10.09 శాతానికి ఎగబాకింది. అయితే, గ్రామీణ భారతంలో మాత్రం నిరుద్యోగ రేటు స్వల్పంగా తగ్గింది. ఇది నవంబర్‌లో 7.55 శాతం నుంచి డిసెంబర్‌లో 7.44 శాతానికి పడిపోయింది. కాగా, డిసెంబర్‌లో పెరిగిన నిరుద్యోగ రేటు హర్యానాలో అధికంగా 37.4 శాతంగా నమోదైంది. ఆ తర్వాతి స్థానంలో రాజస్థాన్ (28.5 శాతం), ఢిల్లీ(20.8 శాతం) లు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా చదువుకున్న వారిలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సెప్టెంబరు-డిసెంబర్ 2022లో ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగిత రేటు 6.15 శాతంగా ఉంది. అయితే, కనీసం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారిలో నిరుద్యోగం రేటు అత్యధికంగా 35.1 శాతంగా ఉంది. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగుల్లో 73 శాతానికి పైగా గ్రాడ్యుయేట్లు ఉన్నారు. సాధారణంగా, భారతదేశంలో, ఎక్కువ విద్యావంతులైన సమూహాలలో నిరుద్యోగం రేటు ఎక్కువగా ఉన్నట్లు మనం చూస్తాము. ఎందుకంటే విద్యావంతులు ఉపాధిని వెతుక్కునే అవకాశం ఎక్కువ. సాంకేతికంగా, విద్యావంతులు అధిక కార్మిక భాగస్వామ్య రేటును కలిగి ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోనూ ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. అయితే రాష్ట్రంలో గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగం రేటు ఎక్కువగా ఉండటం బాధాకరం. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం, ఉద్యోగ నోటిఫికేషన్ సమస్యలు చర్చనీయాంశమవుతున్న తరుణంలో, దేశంలోని నిరుద్యోగం రేటు, మహమ్మారి ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసే ముందు మొత్తం 7 శాతం ఆరు పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ఇటీవల పార్లమెంట్‌లో కేంద్రం సమర్పించిన గణాంకాల ప్రకారం, తెలంగాణలో గ్రామీణ నిరుద్యోగిత రేటు 5.2 శాతం, నగర నిరుద్యోగిత రేటు 10.2 శాతం మరియు 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో మొత్తం నిరుద్యోగిత రేటు 7 శాతం ఉందని ఆవర్తన శ్రామిక శక్తి సూచిక చూపిస్తున్నది. మరోవైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన నోటిఫికేషన్లు రద్దు చేయడం, జరిగిన పరీక్షల్లో పేపర్ లీక్ వ్యవహారంతో నిరుద్యోగులకు తీవ్ర నిరాశ చెంది ఉన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగి, ప్రజల ఆదాయ వనరులు తరుగుతున్నాయి. ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఖర్చు, కేటాయింపులు పడిపోతున్నాయి. రైతులు, ఇతర అన్ని తరగతుల్లో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ప్రజల అప్పులు పెరుగుతున్నాయి. శత కోటీశ్వరుల అప్పులు రద్దు అవుతున్నాయి. వేళ్ళ మీద లెక్క పెట్టగలిగిన సంఖ్యలో ఉన్న కుబేరుల సంపద అంతులేకుండా పెరుగుతున్నదిఎవరి మద్దతుతో ఇలా జరుగుతుందిఅనే సత్యం ప్రజలు తెలుసుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో విజ్ఞత కలిగిన ప్రజలు అవకాశవాద మతతత్వ పార్టీలకు బుద్ధిచెబుతారనిఆశిద్దాం.

# సాంఘిక సమానత్వానికి పునాదులు వేసిన పెరియార్

ఆధిపత్యం, అణచివేత పునాదులుగా లేచిన మతం ఒక వైపు, సమన్యాయం, సమధర్మం ఊపిరిగా పుట్టిన చైతన్యం మరో వైపు. ఈ రెండింటి మధ్య యుద్ధం అనివార్యం ప్రతి తరంలో కాదు, ప్రతి క్షణం లో ఉంటుంది. పెరియార్ ఈరోడ్ వేంకట రామస్వామి ఈరోడ్ పట్టణంలో 1879 వ సంవత్సరం సెప్టెంబర్ 17 వ తారీఖున జన్మించారు. ఈయన పెరియార్ గా, తంద్రై పెరియార్ గా, రామస్వామిగా, ఇ.వి.ఆర్.గా కూడా సుప్రసిద్ధులు. నాస్తికవాది, సంఘ సంస్కర్త. తమిళనాడులో ఆత్మగౌరవ ఉద్యమం, ద్రావిడ ఉద్యమ నిర్మాత. దక్షిణ భారతీయులను రాక్షసులుగా, వానరులుగా చిత్రీకరించిందంటూ రామాయణాన్ని, రాముడిని ఈయన తీవ్రంగా విమర్శించారు. 1904లో ఈయన కాశీ లోని విశ్వనాథుడి దర్శనార్థం వెళ్ళినపుడు అక్కడ జరిగిన అవమానం తో ఆయన నాస్తికుడిగా మారాడని చెప్తారు. హేతువాదిగా మారి హిందూ మతాన్ని అందులో కులవ్యవస్థను అసహ్యించుకున్నారు. మరీ ముఖ్యంగా బ్రాహ్మణ వర్గాన్ని ద్వేషించాడు. ఈయన 1919 నుండి 1925 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉండి దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడాడు. తదనంతర కాలంలో ఈయన, ఇతని అనుచరులు దేశ స్వాతంత్ర్యం కన్నా సాంఘిక సమానత్వం కొరకు ఎక్కువగా పోరాడారు. అన్ని కులాల వారికీ సమానంగా దేవాలయం ప్రవేశార్హత ఉండాలని వాదించారు. 1937 వ సంవత్సరంలో రాజాజీ నేతృత్వంలోని మద్రాస్ ప్రెసిడెన్సీ కాంగ్రెస్ ప్రభుత్వం హిందీ భాషను మద్రాసు రాష్ట్ర పాఠశాలల్లో ప్రవేశ పెట్టినప్పుడు పెరియార్ తన జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో హిందీ వ్యతిరేకోద్యమం పెద్దయెత్తున చేపట్టి చివరికి హిందీ బోధనను విరమింపజేశాడు. పార్లమెంటరీ రాజకీయాల మీద విశ్వాసం కోల్పోయి జస్టిస్ పార్టీని ద్రావిడర్ కళగం అనే సామాజికోద్యమ సంస్థగా మార్చాడు. రాజకీయాల వైపు మొగ్గు చూపిన కొందరు అనుచరులు ఆయన నుండి విడిపోయి అన్నాదురై నాయకత్వంలో ద్రవిడ మున్నేట్ర కళగం (డి.యమ్.కె.) అనే పేరుతో కొత్త పార్టీ ప్రారంభించారు. ఆ



తదుపరి 1969లో అన్నాదురై మరణం తర్వాత కరుణానిధి నాయకత్వంతో విభేదించిన యమ్.జి.రామచంద్రన్ డి.యమ్.కె. నుండి విడిపోయి అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఎ.ఐ.ఎ.డి.యమ్.కె.) అనే పేరుతో మరో పార్టీ స్థాపించారు. ఈ రెండు పార్టీలు అప్పటి నుంచి నేటి వరకు తమిళనాడు రాజకీయాలను శాసిస్తున్నాయి. ఆత్మగౌరవం, సంఘ సంస్కరణ, కుల వ్యవస్థను అంతం చేయడం, సమాన హక్కులు, సోదరభావ సమాజాన్ని స్థాపించాలనే పెరియార్ యొక్క దృక్పథం తత్వశాస్త్రం యొక్క ప్రచారం అర్థాన్ని విడదీయవచ్చు, అతని ప్రకారం, సమాజంలో అసమానతలకు దేవుడిపై ఉన్న విశ్వాసమే ఏకైక కారణం. తమిళనాడు రాజకీయాలు, సాంస్కృతిక జీవితంపై పెరియార్ (గొప్ప వ్యక్తి)గా సుపరిచితులైన ఈవీ రామస్వామి ప్రభావం ఎంత ఉంటుందో చెప్పలేం. కమ్యూనిస్టు నుంచి దళిత ఉద్యమం వరకు తమిళనాడులోని జాతీయవాదుల నుంచి హేతువాదుల వరకు అన్ని భావజాలానికి సంబంధించిన వారు ఆయనను గౌరవిస్తారు. తమ ప్రసంగాలలో ఆయన మాటలను కోట్ చేస్తారు. ఆయన నుంచి స్ఫూర్తిని పొందుతారు. హేతువాది, నాస్తికుడు, పీడిత ప్రజల తరపున పోరాటం చేసిన పెరియార్ సామాజిక, రాజకీయ జీవితంలో అనేక మలుపులు ఉన్నాయి. ఆయన 1919లో గాంధేయవాదిగా, కాంగ్రెస్ కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. మద్యపాన నిషేధం, అంటరానితనం నిర్మూలన లాంటి గాంధీ విధానాల పట్ల ఆకర్షితులయ్యారు. తన భార్య నాగమ్మాయ్, సోదరి బాలాంబాల్ కూడా రాజకీయాల్లో పాల్గొనేలా ప్రోత్సహించారు. వారిద్దరూ కల్లు దుకాణాలకు వ్యతిరేకంగా ముందుండి పోరాటం చేశారు. కల్లు-వ్యతిరేక ఉద్యమంలో భాగంగా ఆయన తన సొంత కొబ్బరి తోటలు నాశనం చేశారు. పెరియార్ రామస్వామి నాయకర్ ద్రవిడనాట నాస్తిక, ఆత్మగౌరవ, స్త్రీ హక్కుల కోసం పోరాటాన్ని నడిపించినవాడు. తమిళ భూమి మీద నిలబడి "తమిళ భాష ఒక ఆటవిక భాష" అని అనగలిగే, ఎందుకు అనాల్సి వచ్చిందో చెప్పిన ధైర్యం పెరియార్ ది. ఇప్పటికీ చాలా మందికి పెరియార్ అనగానే నాస్తిక ఉద్యమం మాత్రమే గుర్తుకు వస్తుంది. కానీ ఆయన ఆలోచనలు అనంతమైన పీడనకు వ్యతిరేకంగా ఉండేది. 'ఎందుకు?' అని ప్రశ్నించడం మొదలు పెట్టినవాడు ఎంత సామాజిక మార్పు తీసుకురాగలడో నిరూపించి చూపించిన రామస్వామి నాయకర్ జీవితం గురించి తెలుసుకోవాల్సింది చాలా ఉన్నాయి. ఆయన కేవలం "దేవుడు లేడు" అనే మాట దగ్గరే ఆగిపోలేదు. నిజానికి నాస్తికత్వం అనేది రామస్వామి చెప్పిన వాటిల్లో ఒకటి మాత్రమే. తమిళ, ఇంగ్లీష్ లో పెరియార్ జీవితం మీద, ఆయన ఆలోచనల మీద పుస్తకాలు వచ్చినా అవి మిగతా ప్రాంతీయ భాషల్లోకి పెద్దగా అందుబాటులోకి రాలేదు. అందుకే ఆయన సమగ్ర జీవితం మీదా, ఆయన పూర్తిస్థాయి ఆలోచనల మీదా ఇప్పటికీ చాలా అపోహలున్నాయి. వివక్షకు వ్యతిరేకంగా, విలువల పేరుతో బానిసత్వాన్ని సమర్థించే పోకడలకు ఎదురు నిలవడం అంటే జీవితాన్ని ఉద్యమం చేసుకోవడం. ఆ ఉద్యమాన్ని రాబోయే తరాలకు అందించడం. చిన్న కూలీ ఇంటి బిడ్డగా మొదలైన వ్యక్తి ఒక రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలిగే స్థాయిలో ఒక పొలిటికల్ పార్టీని నిర్మాణం చేసేదాకా ఎదిగిన క్రమం, ఆ పోరాటం, కోట్లమంది ఒక చట్రంలో బతుకుతుంటే, అది సరైంది కాదని చెప్పటానికి. వాళ్ళ నుంచి వచ్చే వ్యతిరేకతను ఎదుర్కొంటూ నిలబడటం మామూలు విషయం కాదు. దేశదేశాల్లో ఇప్పటికీ ఆయన ప్రభావం ఉన్న మనుషులు లక్షల సంఖ్యలో పెరుగుతున్నారు. స్త్రీల హక్కులలో, వాళ్ళ అభివృద్ధి, అంగీకరించే దిశలో మార్పు జరుగుతూ వస్తోంది. ఈ విషయాన్ని తెలుసుకోవడానికి, పెరియార్ ని, ఆయన ఆలోచనా విధానాన్ని ఇప్పటి తరం అధ్యయనం చేయాలి. వైకోమ్ పోరాటం, ఆత్మగౌరవ సంస్థ ప్రారంభం, ఆత్మ గౌరవం వివాహాలు, తమిళ భాషలో అక్షరాల మీద చేసిన రీసెర్చ్ లాంటి అంశాలతో పాటు అత్యంత వివాదాస్పదం అయిన ఆయన లేటు వయసు వివాహం, స్త్రీల హక్కులు, సామాజిక న్యాయం గురించి ఆయన ఆలోచనలు ఎలా ఉండేవో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. పెరియార్ రచనలు మరియు ఇతర ద్రావిడ భాష రచనలు భాషాడంబరాలు లేకుండా చిన్న పిల్లలకు కూడా అర్థమయ్యేంత సరళంగా ఉండేట్లు చూడాలి, పెరియార్ వాదాన్ని ముందుకు తీసుకుపోవడానికి, పెరియార్ జీవితాన్ని తెలుసుకోవడానికి ప్రాథమికంగా ఇలాంటి రచనలు ఉపయోగపడతాయి. పెరియార్ . ఉదయనిధి కేవలం ఈ సనాతన పోరాటానికి అధునాతన రూపం మాత్రమే. ఎప్పుడో ఒకప్పుడు ఎవరో ఒకరు ఇక ఇప్పుడైనా లేవండ్రా బాబూ అని గర్జిస్తారు, సంగ్రామం సమసిపోలేదని చెప్తారు. యుగాల పొడవునా కురిసిన నెత్తుటి సాక్షిగా జాతి మొత్తాన్ని మేలుకొలిపే పొద్దుపొడుపు పాటందుకుంటారు. ఇదేదో ఇప్పుడే మొదలైనట్టు మతతత్వ పార్టీ హుంకరిస్తుంది. 24 డిసెంబరు 1973 న కన్నుమూశారు, ఆయన ఆలోచన విధానం సమాజంలో పెను మార్పులు తీసుకువచ్చింది.

**డా. యం.సురేష్ బాబు,**

## 18న తిరుపతి స్విమ్స్ ఓపీ, ఓటీలకు సెలవు



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి:తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్)లో ఈ నెల 18వ తేదీ వినాయక చవితి సందర్భంగా ఓపీ, ఓటీ విభాగాలకు సెలవు ప్రకటించినట్లు సూపరిటెండెంట్ డాక్టర్ రామ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అత్యవసర సేవలు యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు. ప్రజలు, పేషెంట్లు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## ఏపీని అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక నాయకుడు చంద్రబాబు: డాక్టర్ చదలవాడ అరవింద బాబు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి. ):ఏపీని అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ 3వరోజు తెలుగు యువత, ఐటీడీపీ, టీఎన్ఎస్ఎఫ్,ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు పాల్గొన్న నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయాక లోటు బడ్జెట్లో ఉన్న ఏపీని అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక నాయకుడు చంద్రబాబు రాజధాని లేని రాష్ట్రానికి రైతులు తమ 33 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారంటే అది చంద్రబాబు మీద ఉన్న నమ్మకం బాబు హయాంలో అన్ని రంగాల్లో ముందున్న ఏపీ ఈరోజు వెనుకబడడానికి కారణం జగన్ రెడ్డి, జైలు పక్షి జగన్ రెడ్డి కక్ష పూరితంగా లేని స్కాంనీ సృష్టించి చంద్రబాబు ని అరెస్ట్ చేయించాడని, జగన్ రెడ్డి కి ఓటమి భయం పట్టుకుని ఈ సైకో పనులు చేస్తున్నాడని ఈ రోజు అన్ని వర్గాల ప్రజలు బాబు అక్రమ అరెస్ట్ నీ ఖండిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ , రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వర్లుగారు, యువ నాయకులు కడియాల లలిత్ , కొల్లి బ్రహ్మయ్య , మరియు తెలుగు యువత నాయకులు,ఐటిడిపి సభ్యులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు ఈ శనివారం అంశం

**ఈ శనివారం (16-09-23) "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో ప్రసంగం ''కాలమ్స్ కథ-కమామిషు'' అంశం పై సీనియర్ జర్నలిస్ట్ డా. నాగసూరి వేణుగోపాల్ ప్రసంగం సి.ఆర్. మీడియా అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు**

ప్రజా పాలన ప్రతినిధి : సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు నిర్వహిస్తోన్న ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో భాగంగా ఈ శనివారం (16-09-23) న, సీనియర్ జర్నలిస్ట్ డా. నాగసూరి వేణుగోపాల్ ప్రత్యేక ప్రసంగం ఇవ్వ నున్నారని ఆ సంస్థ చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. "కాలమ్స్ కథ-కమామిషు" అనే అంశం పై శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు డా. నాగసూరి వేణుగోపాల్ ప్రసంగిస్తారని ఆ ప్రకటన లో చైర్మన్ పేర్కొన్నారు. "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా తాము అధ్యక్షత వహిస్తామని, కోర్సు కోఆర్డినేటర్ ఎల్.వి.కె. రెడ్డి పరిచయ కర్తగా, మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కె. శరత్ సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని చైర్మన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మృతిని తల్లికి ప్రభుత్వ తరపున చెక్కును అందజేసిన, ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్.



పల్నాడు జిల్లా నరసరావుపేట సెప్టెంబర్ 15. (ప్రజా పాలన ప్రతినిధి. ): మృతుని తల్లికి ప్రభుత్వం తరపున చెక్కును అందజేసిన, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్. శుక్రవారం తమ కార్యాలయంలో చెక్కును అందజేశారు. వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దళిత సంక్షేమ జేఏసీ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు అట్లూరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గుత్తికొండ వాస్తవ్యుడు హతుడు సాంబయ్య తల్లి కి గౌరవనీయులు గురిజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి గారు చేతుల మీదుగా ప్రభుత్వం వారు ఇచ్చిన 4,12000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ గత నెల పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామ నివాసి అయిన దార్ల సాంబయ్య అతికిరాతకంగా పెట్రోలు పోసి తగలబెట్టిన సంఘటన గుత్తికొండ లో జరిగితే గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ఈ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ హుటా హుటిన బయలుదేరి గుత్తికొండలోని సాంబయ్య గృహాన్ని దర్శించి సాంబయ్య తల్లి ని పరామర్శించి ఆమెకు జరగాల్సిన న్యాయాన్ని అధికారులతో మాట్లాడి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ముద్దాయిలని అరెస్టు చేయించారు. కేసులో బాధితులకు అట్రాసిటీ కేసు కింద వచ్చే బెనిఫిట్స్ను త్వరగా ఆమెకి చెందే విధంగా అధికారులపై ఒత్తిడి తెచ్చినటువంటి విషయం జరిగింది. అంతేకాక అట్రాసిటీ కేసులో బాధితురాలు కి ఎనిమిది లక్షల 12 వేల రూపాయలు ఐదు ఎకరాల భూమిని పక్కా గృహంలో ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇచ్చే విధంగా అధికారులతో మాట్లాడి మొదటిగా నాలుగు లక్షల 12 వేల రూపాయలు గౌరవ శాసనసభ్యులు దళితులకు అండగా నిలిచే కుటుంబం రాజకీయాలకతీతంగా సహాయ సహకారాలు అందించే కుటుంబం కాసు మహేష్ రెడ్డి గారుదేనని అలాగనే ఈ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ గారు దళితులకి కష్టమొస్తే నేనున్నానంటూ దళితుల కోసం అహోరనిశలు కృషి చేస్తున్న గొప్ప నాయకుడు మారుమూడి విక్టర్ ప్రసాద్ అని ఈ సందర్భంగా అట్లూరి విజయ్ కుమార్ అన్నారు.

## తల్లి చనిపోయిన ఇద్దరు చిన్నారులకుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 15 ప్రజాపాలనప్రతినిధి ,మా గల్లు గ్రామానికి చెందిన బొజ్జగాని వెంకటేశ్వరమ్మ ఇ టీవల కాలంలో ఆడబిడ్డకు జన్మనిచ్చి విజయవాడ లో మృతి చెందింది. ఈ విషయాన్ని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ రాష్ట్ర ప్రభుత్వ విప్,జ గ్గయ్యపేట ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాన దృష్టికి తీసుకురావడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ని లుస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ మేరకు చిన్నా రుల విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లడంతో వెనువెంటనే స్పందించి 3 లక్షల రూపాయల వారి కుటుంబ సభ్యులకు మంజూ రు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంజూరైన చెక్కును గురువారం రాత్రి లబ్ధిదారునికి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను వారి తనయులు నియోజ కవర్గ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్ర సాద్ బాబు అందివ్వడం జరిగింది.అనంతరం మృ తురాలి భర్త అయినా చంద్రశేఖర్ కుటుంబ ఆర్థిక ఎ దుగుదల కోసం ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగం ఇప్పిస్తాన ని హామీ ఇచ్చారు.దీనితో కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి, ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభానుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



పల్నాడు జిల్లా నరసరావుపేట సెప్టెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి.) ఇంజనీర్స్ పితామహుడు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 56వ జన్మదినోత్సవం మరియు 162 వ ఇంజనీర్స్ డే ని ఘనంగా నిర్వహించిన నరసరావుపేట పట్టణ లైసెన్సుడ్ ఇంజనీర్స్ %డ% సర్వేయర్స్ సంక్షేమ సంఘం ....ముందుగా ఉదయం 9గంటలకు మున్సిపల్ ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి విగ్రహానికి ఇంజనీర్స్ సంఘం తరపున ఘన నివాళులు అర్పించి న తరువాత ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించారు .. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా రాష్ట్ర ఇంజనీర్స్ సంక్షేమ సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మసాని కమలాకర రెడ్డి , పంచాయతీ రాజ్ శాఖ DE కె హరనాద్ , పట్టణ ప్రణాళికా విభాగపు అధికారి ఎం వి నరసింహారావు , పట్టణ ప్రణాళికా విభాగపు సూపెర్వైసర్ కె వి సత్యనారాయణ , ఉమ్మడి గుంటూరు జిల్లా ముఖ్య కార్యదర్శి ఆర్ సతీష్ కుమార్ , ఉపాధ్యక్షులు బి వెంకట నారాయణ , నరసరావుపేట పట్టణ ఇంజనీర్స్ సంఘ ముఖ్య కార్యదర్శి బి శ్రీనివాస సింగ్ , కోశాధికారి జి అనిల్ , గౌరవ అధ్యక్షులు జి పి రంగయ్య , గౌరవ సలహాదారులు ఆర్ బ్రహ్మయ్య , జిందాల్ పాంథర్ స్టీల్ పి కిషోర్ మరియు ఈసి సభ్యులు తదితర ఇంజనీర్స్ పాల్గొన్నారు .. సభలో ప్రసంగించిన ప్రతి ఒక్కరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి గొప్పతనాన్ని , సేవా గుణాన్ని గొప్పగా వివరించారు .. రాష్ట్ర ఇంజనీర్స్ సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మసాని కమలాకర రెడ్డి సంఘంలో ప్రతి సభ్యుడు విశ్వేశ్వరయ్య గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నిరంతరం అభివృద్ధి కోసం కష్టపడాలి సమాజంకోసం సేవ చెయ్యాలని అన్నారు .. కార్యక్రమంలో అతిధులను ఘనంగా సన్మానించారు.

# హలో మాల చలో ఢిల్లీ



పల్నాడు జిల్లా నరసరావుపేట: ఈ నెల 20,21 తేదీలలో %ూజ% వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ నాయకత్వంలో హలో మాల చలో ఢిల్లీ పేరిట వేలాది మంది మాలలు జంతర్మంతర్లో జరుగు నిరసన దీక్ష కార్యక్రమానికి తరలిరావాలని పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలోని స్థానిక ఎన్జీవో హెూం లో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ దేశంలో కాలం చెల్లిన వర్గీకరణను మళ్లీ తెరపైకి తెచ్చి మాలా మాదిగలను విడగొట్టే ప్రయత్నం అగ్రవర్ణ రాజకీయ పార్టీలన్నీ మూకుమ్మడిగా చేస్తున్నాయని దేశంలో కులం పేరిట మతం పేరిట ఒకపక్క దాడులు జరుగుతుంటే మరోపక్క ఉన్న రిజర్వేషన్స్ ను ఎత్తివేయాలనే కుట్ర నడుస్తుంటే వాటిపైన స్పందించాల్సిన బాధ్యత %వీౌూ% నాయకులు పైన కూడా వుందని తెలియచేస్తూ ఈరోజు దళితులలో అనైక్యతకు గురవుతున్నామని విడిపోతే చెడిపోతాం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశించిన రాజ్యాధికారం వైపు కలిసి ప్రయాణం చేయాల్సిన అవసరం ఈ సమయమేనని ఐక్యతతో పెరిగిన జనాభా ప్రకారం రిజర్వేషన్స్ పెంచుకోవాల్సిన బాధ్యత, ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్స్ ఇలాంటి కోకొల్లలు సమస్యలపై ప్రయాణం చేయడానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని చెబుతూ ఈ నెలలో ఢిల్లీలో జరుగు నిరసన దీక్ష కార్యక్రమానికి మాలలు వేలదిగా రావాలని పిలుపునిస్తున్నాము ఈ కార్యక్రమంలో మాల మహానాడు సోషల్ మీడియా పల్నాడు జిల్లా ఇంచార్జ్ గోదాబాల,మాల మహానాడు నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు వుస్తేలా జయరావు, నరసరావుపేట నియోజకవర్గం యూత్ అధ్యక్షులు సేవా సామేలు, పట్టణ సెక్రటరీ మెదబలిమి సాంబశివ, గేరపాటి మోహన్రావు, గోదా నీలాంబరం, చార్లీ,సంసోను, కారు మంచి కమల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జడ శ్రావణ్ కుమార్ కు ప్రాణహాని ఉంది.. ప్రభుత్వం భద్రత కల్పించాలి



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. సెప్టెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి. ): రాష్ట్ర ప్రభుత్వ పెద్దల నుండి మాజీ న్యాయమూర్తి, హైకోర్టు న్యాయవాది, లిజై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) అధినేత జడ శ్రావణ్ కుమార్ కు ప్రాణహాని ఉందనిలి ప్రభుత్వం భద్రత కల్పించాలని లిజై భీమ్ భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి డిమాండ్ చేశారు. లిశుక్రవారంలి సాయంత్రం పల్నాడు జిల్లా లిసత్తెనపల్లిలి లిపార్టీ కార్యాలయంలోలి ఆయన విలేకరులతో మాట్లాడారు. లిశ్రావణ్ కుమార్లి ఏపీ న్యాయవ్యవస్థలో న్యాయమూర్తి గా పనిచేసి రాజీనామ చేసి హైకోర్టు న్యాయ వాదిగా ప్రాక్టీస్ చేస్తూ రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా లిజై భీమ్ భారత్ పార్టీలి అనే రాజకీయ పార్టీ ఏర్పాటు చేశారని ఆయన వివరించారు. విశ్వవిద్యాలయాల్లో ఉప కులపతుల నియామకం, కోవిడ్ సమయంలో మాస్క్ అడిగిన డాక్టర్.సుధాకర్, చీరాలలో కిరణ్ అనే వ్యక్తి మాస్క్ పెట్టుకోలేదని ఓ ఎస్ఐ కొట్టి చంపిన ఉదంతం, ఇసుక అక్రమంపై ప్రశ్నించినందుకు పోలీస్ స్టేషన్ లో నే వర ప్రసాద్ కు శిరోమండలం చేయటం, డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డేలివర్ చేసిన ఎమ్మెల్సీ ఆనంతబాబు, కడపలో డాక్టర్ అచ్చయ్య, గుంటూరులో రమ్య హత్య తదితర సంఘటనలపై లిశ్రావణ్ కుమార్లి బాధితుల తరుపున నిలబడి న్యాయ, వీధి పోరాటం చేశారని చెప్పారు. అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలకు అధికార పార్టీ రంగులు వేయటం, పట్టాదారు పాస్ పుస్త కాలపైన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఫోటో, స్థల రిజిస్ట్రేషన్ కి ఒరిజినల్ దస్తవేజులు కాకుండా నకళ్లు ఇవ్వటం, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు లో నేరారోపణలు ఎదురుకొంటున్న వారిని నియమించడం, వినుకొండ లో 175 ఎకరాలు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునేలా కోర్టు ల్లో కేసులు వేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా వాదిస్తున్నారని ఆయన వివరించారు. రాజధాని అమరావతి రైతులకు మద్దతు గా న్యాయ, వీధి పోరాటం ఇటీవల మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు, అరెస్ట్, జైలుకు పంపే అంశాలపై ఉత్పన్నమయ్యే న్యాయ సమస్యలు అధికమించే విధానాలను మీడియా ద్వారా వెల్లడిస్తున్నా క్రమం, ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిక విధానాలపై ప్రశ్నిస్తున్నారని తెలిపారు. డాక్టర్.బి.ఆర్.అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎవరికి అన్యాయం జరిగినా పోరాడుతున్నడని ప్రభుత్వ పెద్దలే ప్రాణాలు తీయడానికి ప్రణాళిక రచన చేస్తారా ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల నుండే ప్రాణహాని ఉందని లిశ్రావణ్ కుమార్లి కు అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం లినిన్న గురువారం విజయవాడ పోలీస్ కమిషనర్లి కు పిర్యాదు చేశారని తెలిపారు. తమ అధినేత, వారి కుటుంబానికి, వారి మిత్రులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలు ఆందోళన నిర్వహిస్తామని ఆయన చెప్పారు. సమావేశంలో లిపార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు మహంకాళి వెంకట్రావ్, జడ కమల్ కుమార్, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, డేవిడ్లి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రావిపాడు లో మహిళలు నిరసన ధర్నా



పల్నాడు జిల్లా.నరసరావుపేట . సెప్టెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలినరసరావుపేట మండలం రావిపాడు గ్రామం లో రిలే నిరాహార దీక్షలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు . ఈ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డా" చదలవాడ.అరవింద బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు చంద్రబాబుకు అండగా మహిళలు ప్రతి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు నియోజకవర్గంలో ప్రతిరోజు నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రాగిపాడు తెలుగుదేశం పార్టీ మహిళలు మహిళ నాయకులు పాల్గొన్నారు

## మట్టి వినాయకుడిని పూజిద్దాం: కలెక్టర్



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి :భక్తితో పాటు పర్యావరణానికి మేలు చేసేలా ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించాలని తిరుపతి కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. తుడా మైదానం ఇండోర్ స్టేడియంలో శ్రీవరసిద్ధి వినాయక మహెూత్సవ కమిటీ ఆహ్వానం మేరకు కలెక్టర్ విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు

## జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు




వీరులపాడు సెప్టెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి మం డలంలోని అల్లూరు గ్రామంలో "జగనన్న ఆరోగ్య సు రక్ష" క్యాంపెయిన్ ను శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు ప్రారంభించి, వైద్యారోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారని, రాష్ట్రంలోని ఆసుపత్రులను అధునికరించి, వైద్య సే వలను మెరుగుపరిచారన్నారు. దేశంలోనే ఎక్కడా లే నివిధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్య సేవలను ప్రజలు ముంగిటికే చేర్చారని తెలిపారు. ఇప్పుడు ప్ర తి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తు గానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు చె ప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్ర తి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది వాక బు చేస్తారని, ఆ తర్వాత వైద్య శిబిరాల్లో పరీక్షలు చే సి అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందిస్తారని వెల్లడించారు. దీని ద్వారా ఆరోగ్య సమస్యలు మరిం త పెద్దవై, చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముం దుగానే గుర్తించి, వైద్యం అందించి, ఆరోగ్యవంతులు గా చేయడం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమ ఉద్దేశమన్నారు ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## దళితుల స్మశానాలను సైతం ఆక్రమిస్తున్న అగ్రవర్ణాలు

**దళితుల స్మశానాలను భూములను కాపాడాలి**



గోపవరం మండలం సంద్రపల్లెపంచాయతీ ఎస్ రామాపురం గ్రామ పొలం సర్వేనెంబర్ 1165 లో బుచ్చనపల్లిఎస్సీ కాలనీ పక్కనే తరతరాలుగా ఉన్నటువంటి వారి స్మశానాన్ని సైతం అగ్రవర్ణాల బలంతో బీసీలుదౌర్జన్యంగా వాము దొడ్లు వేసుకుంటూ అక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని అంతేకాకుండా ఎస్సీల పొలానికి వెనక భాగాన ఉన్న వారి పొలాలకు వీరి స్మశానంలో నుండి భూముల నుండి దారి ఇవ్వాలని వీరిని భయభ్రాంతులకు గురిచేస్తూ దౌర్జన్యం చేస్తున్నారని అన్యాయంగా దళితుల జోలికి వచ్చి వారి భూములను ఆక్రమించాలని చూసిన సహించేది లేదని కమ్యూనిస్టు నాయకులు నాగదాసరి ఇమ్మానియేల్ బిఎస్పీ బద్వేల్ అధ్యక్షులు గౌస్ పీర్ పూలే అంబేద్కర్ రాజాధికార ఆశయ సాధన సమితి అధ్యక్షులు పిచ్చయ్య దళిత నాయకులు మురళి తెలిపారు శుక్రవారం ప్రజా సంఘాలు మీడియా ఆధ్వర్యంలో ఎస్సీల స్మశానం పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల పొలాలకు ముందు ఎస్సీల పొలాలు స్మశానం ఉందన్న అక్కసుతో వారి పొలాల్లోకి దారి ఉన్నప్పటికీ కక్షపూరితంగా దళితులపై దౌర్జన్యం చేస్తూ వీరి స్మశానంలో నుంచి వీరి పొలాల నుంచి దారి కావాలని వీరిని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని వారు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు న్యాయం జరగాలని ఉద్దేశంతో వాలెంటరు వ్యవస్థను ఏర్పాటు చేస్తే వాలంటరీ మౌనిక పేదలకు అన్యాయం జరిగే విధంగా ప్రవర్తించడం సమంజసం కాదని ఎలాంటి ఆధారాలు లేకుండా వాలంటరీ మౌనిక వారి చిన్నాన్న పెదనాన్న భూములు ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్న వాటిపైన రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వకపోగా దళితులు వారి స్మశానం వద్ద ఉన్నటువంటి ఐదు సెంట్ల 10 సెంట్లు గత 30 ఏళ్లుగా సాగు చేసుకున్నటువంటి భూమి లో రెవిన్యూ బోర్డు పెట్టించడం సమంజసం కాదన్నారు దళితుల వారి పొలంలో వారు పనిచేసుకుంటుండగా వారిపై దౌర్జన్యాలకు దిగడం వీరు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టిన పోలీసులు కూడా దళితుల వ్యతిరేకంగా వ్యవహరించడం సమంజసం కాదని వారి పేర్కొన్నారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు న్యాయం జరిగే విధంగా సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజాసంఘాలను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బాధితులు ఈశ్వరయ్య చెన్నమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు

## జగన్మోహన్ రెడ్డిని ప్రజలు క్షమించరు కొనకళ్ల నారా యణ రావు



జగ్గయ్యపేట సెప్టెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధితెలు గుదేశం పార్టీ అధినేత మన్య నారా చంద్రబాబు నా యుడు అక్రమ అరెస్టు డిమాండ్కు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు చేపట్టిన రిలే నిరా హార దీక్షలో భాగంగా నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఏర్పాటు చేసిన నిరాహార దీ క్షలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలో మండలంలో వివిధ గ్రామాల తెలుగు యువ త నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష శి బిరాన్ని స్థానిక తెదేపా నేతలతో కలిసి సందర్శించి దీ క్షలో కూర్చున్న తెలుగు యువత నాయకులకు కం డువాలు కప్పి దీక్షను, ప్రారంభించి, సంఘీభావం తెలి పిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ బందరు పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయ ణ రావుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆంధ్ర ప్ర దేశ్లో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కుట్రల గు రించి ప్రజలు స్పష్టంగా తెలుసుకుంటున్నారని తెలు గుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చే యడాన్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని, రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ, జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణులు ఆధ్వర్యంలో విశ్వకర్మ కౌశల్ యోజన అవగాహన సదస్సు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :లికాకినాడ జిల్లాలి విశ్వకర్మ కౌశల్ యోజన అవగాహన సదస్సు కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులవల్లి గ్రామంలో పంచదాయల విశ్వబ్రాహ్మణుల సంగటిత ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణుడు ఒక పండుగలాగా జరుపుకోవాలని అలాగే ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణ ఇంటి మీద విశ్వకర్మ భగవానుడు జెండా ఎగరాలని స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైనా విశ్వబ్రాహ్మణులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనకబడి ఉన్నారని ఎదగాలంటే ఐకమత్యంగా ఉండి కేంద్రం నుండి రాష్ట్రం నుండి మనం పొందవలసిన లబ్ది పొందాలని వివరించారు.. మీడియా సమావేశంలో మాట్లాడుతూ పంచదాయల విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ కౌశల్ యోజన పథకం యొక్క వివరణ మరియు ఆర్టిజన్ కార్డు పొందుట గురించి. గౌరవ భారత ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌశల్ యోజన పంచ వృత్తుల విశ్వబ్రాహ్మణులు వినియోగించుకోవాలని. ఆయన అన్నారు.అలాగే జగ్గంపేట నియోజకవర్గ బిజెపి కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ గారు మాట్లాడుతూ. సృష్టికి మూలం విశ్వకర్మ సంతతి విశ్వబ్రాహ్మణులు లేనిది విశ్వంబు లేదు విశ్వబ్రాహ్మణులు చేతివృత్తులతో నైపుణ్యం గల అతి సుందరమైన మేధావులుగా గౌరవ భారత ప్రధానమంత్రి మోడీ గుర్తించడం తద్వారా విశ్వకర్మ భగవానుడు పేరు మీద 18 కులాలను తీసుకుని విశ్వకర్మ కౌశల్ యోజన పథకాన్ని నిర్మించి కనుమరుగవుతున్న చేతి వృత్తి కళాకారులను మరింత నైపుణ్యంతో అభివృద్ధి చెందడానికి మహత్తరమైన కార్యక్రమం తలపెట్టిన విషయాన్ని విశ్వబ్రాహ్మణులు అందరికీ కూడావివరించారు ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా విశ్వకర్మ కౌశల్ యోజన కన్వీనర్ ఆవుపాటి ఉమా శంకర్ కో కన్వీనర్ పెంటపాటి వీరబాబు కో కన్వీనర్ తాళబత్తుల భార్గవాచారి జగ్గంపేట మండల కన్వీనర్ దవరసింగ్ వరప్రసాద్ ఏలేశ్వరం మండల కన్వీనర్ ఇంజరపు వరప్రసాద్పిఠాపురం మండల కన్వీనర్ శ్రీమతి వెదురుపర్తి గాయత్రి పాల్గొన్నారు

## మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం:ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి ప ట్టణం 14 వ సచివాలయం 31 వ వార్డు పుట్ట బజార్ నుండి శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వవి ప్,జగ్గయ్య పేట ఎమ్మెల్యే,టిటిడి పాలకమండలి సభ్యులు సామి నేని ఉదయభాను వారి తనయులు నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బా బు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడు తూ మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమం త్రి జగన్మోహన్ రెడ్డి గారు పాలనను సాగిస్తున్నారని అని అన్నారు. నామినేటెడ్ పదవులలో సైతం 50 శా తం రిజర్వేషన్ కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రమే దక్కుతుందన్నారు. మహిళలకు, విద్యార్థులకు, రైతన్నలకు అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరుస్తున్నారని గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా మన జగన్మోహన్ రెడ్డి సమర్థ వంతంగా సంక్షేమ పథకాలు అందించారని సందర్భం గా తెలిపారు.అనంతరం శాంతినగర్ స్థానికుల విజ్ఞప్తి మేరకు 3 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయబోయే నిర్మాణానికి శంకుస్థాపన చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్,హాఫీజు న్నిసా ఫిరోజ్ ఖాన్,కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య, దుర్గగుడి డైరెక్టర్ నంబూరి రవి,చేనేత విభాగం అధ్య క్షుడు పెంటి శ్రీనివాస్,గురునాథం,దేవాభక్తుని నాగేశ్వ రరావు,గోవింద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొ న్నారు

## చంద్రబాబు విడుదల అవ్వాలని జగ్గంపేట మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు

**హాజరైన జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 15: జగ్గంపేట జామియా మసీదులో టిడిపి అధినేత చంద్రబాబు విడుదల అవ్వాలని జగ్గంపేట ముస్లింలు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై ముస్లిమ్స్ తో పాటు ఆయన కూడా ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో ముందుకు నడిపించారని ముస్లిమ్స్ కు రంజాన్ తోఫా, దులహన్ పథకం, వంటి ఎన్నో పథకాలతో ఆదుకున్నారని అటువంటి నాయకుడికి కృతజ్ఞతతో ఈరోజు ముస్లిం పెద్దలు చేస్తున్న ప్రార్థనలు వృధాగా పోవని తొందర్లోనే చంద్రబాబు కలిగిన ముత్యం ల బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, రాష్ట్రటిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి కాజా, నియోజవర్గ మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షులు షేక్ వల్లి, సలీం, చిన్న కాజా, రెహమాన్, అమీర్, గాలిబ్ సాహెబ్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రబాబును విడుదల చేయాలని చేపట్టిన నిరాహా ర దీక్షకు సంఘీభావం తెలిపిన కొనకళ్ల నారాయణరా వు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




నందిగామ సెప్టెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి చంద్ర బాబు అరెస్ట్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దే శం పార్టీ శ్రేణులు చేపట్టిన నిరాహార దీక్షలో భాగంగా పట్టణంలోని రైతుపేటలో గల తెదేపా కార్యాలయం నందు పార్టీ కార్యకర్తలు నాయకులు నిరాహార దీక్ష చే పట్టారు ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ల నారా యణరావు తదితరులు సంఘీభావం తెలియజేశారు ఈ నిరాహార దీక్షలో చందర్లపాడు మండలం ఉస్తేపల్లి గ్రామం వారు రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా వారికి స్థానిక తెదేపా నేతలు, మిత్రపక్షాలు జనసేన నాయ కులు, సిపిఐ నాయకులు, తదితరులు మద్దతు తెలి యజేశారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న మర్రిపాక వైసిపి నాయకులు

**జగన్ కు రోజులు దగ్గర పడ్డాయి**

**రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ**

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 15: కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం పక్కన చంద్రబాబుకు మద్దతుగా బీసీల రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద జగ్గంపేట మండలం



మర్రిపాక గ్రామానికి చెందిన జగటం వెంకటేశ్వర్లు, తండు శ్రీనివాస్, సాకా రాంబాబు, వజ్రపు చినబాబు, వజ్రపు జార్జి, కోమర్తి కృష్ణ, కప్పవరపుపండు, వజ్రంగి బాలాజీ, మేడి చెట్టు చిన్న, కలిగట్ల రమేష్ తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఈరోజు మర్రిపాక నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామని రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ జగన్ రెడ్డికి రోజుల దగ్గర పడ్డాయని ప్రజలు ఈ నియంత పరిపాలన పై తిరుగుబాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వడానికి చూస్తున్నారని దానికి నిదర్శనం ఈరోజు మర్రిపాక నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలేనని ఇదేవిధంగా రాబోయే రోజుల్లో మరింత మంది పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపాక టిడిపి నేతలు గద్దె మారుతి కాపారపు వెంకటరమణ కోమర్తి రాంబాబు, మాజీ సర్పంచ్ కలికట్ల గంగాధర్, ఏడిద రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వీడి వైసీపీలో చేరిక వైసీపీ కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో ప్రభుత్వవిప్,సామినేని ఉదయభాను స్వగృ హంలో పట్టణం 24వ వార్డుకు చెందిన మక్కళ్ల శ్రీని వాస్ (వాసు) ప్రతిపక్ష టిడిపిని వీడి అధికార వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సంద ర్భంగా చేరిన వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యు లు సామినేని ఉదయభాన,వారి తనయులు నియో జకవర్గ యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో గుంజా హు స్సేన్,తాళ్లూరు వెంకటేశ్వర్లు,గుంజా శివ,తదితర ము ఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జె సి యస్ కాకినాడ జిల్లా కోఆర్డినేటర్‌గా ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. :వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా జె.సి.యస్ కో ఆర్డినేటర్ గా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రామచంద్రాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ నియమితులు అయ్యారు. ఈ మేరకు ఈరోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మరియు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు వి. విజయ సాయిరెడ్డి గారి సంతకాలతో నియామక పత్రాలు అందాయి. జె సి యస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పుత్తా ప్రతాపరెడ్డి గారి నుండి ఈ సమాచారం అందినట్లు ఒమ్మి రఘురామ్ మీడియాకు తెలియజేసారు. తనపై నమ్మకంతో పార్టీ ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిన జె.సి.యస్ సిస్టమ్ లో తనకు జిల్లా కో ఆర్డినేటర్ గా బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి జగన్ గారికి, వి. విజయ సాయిరెడ్డి గారికి, రాష్ట్ర కో ఆర్డినేటర్ పుత్తా ప్రతాప్ రెడ్డి గారికి, పార్టీ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులకు రఘురామ్ కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన పనిని సమర్థవంతంగా పూర్తి చేసి పార్టీ గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ ను పలువురు అభినందించారు.

# టీ డీ పీ నాయకులు నిరసన దీక్ష





భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 15: భీమునిపట్నం తెలుగు దేశం పార్టీ ఆఫీసు లో చంద్రబాబు నాయుడు గారు అరెస్ట్ కు నిరసనగా టీడీపీ భీమిలి ఇంచర్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిరసన కార్యక్రమం చేపట్టారు మా నాయడు వెంట మీము ఏంత దూరమైన వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతూ సైకో పాలన పోయి రామరాజ్యం రావడం అతి దగ్గర్లో యన్నది కనుకనే ఇలా ఎగిరెగిరి పడుతున్నాడు అరే దిపనికే వెలుగెక్కువలా పతనానికి ఇది ఒక శుభసూచకం అని పేర్కొన్నారు నిరసనలో భాగంగా గంభీరం పంచాయితీ టీ డీ పీ మాజీ సర్పంచ్ వాణపల్లి ముత్యాలరావుదల్లి రాంబాబు,బొట్ట శ్రీను,కంద్రపు అప్పల రెడ్డి,వెంపాడ నొకరాజు,దెక్కట అప్పల గురువులు,ఉప్పాడ అప్పల నరసయ్య,పాల్గొన్నారు.

## వాస్తవాలు ప్రజలకి తెలియజేయండి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 15 :6/9/23 తేదీన ప్రముఖ దిన పత్రికలో తనపై తప్పుడు ఆరోపణలతో వచ్చిన వార్తలో వాస్తవం లేదని విశాఖ జిల్లా ఆనందపురం మండలం గండిగుండం గ్రామ సర్పంచ్ జి. శ్రీనివాన్ వివరణ ఇచ్చారు... తాను గ్రామంలో ఉన్న ప్రజలందరితో మమేకమై కలిసి తిరుగుతానని గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అందువలన నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేని కొంత మంది వ్యక్తులు తన పై తప్పుడు వార్తలు రాయించడం సబువు కాదని మీడియా సమావేశంలో జి. శ్రీనివాస్ తెలిపారు... వార్త పత్రికలంటే తనకు అపారమైన గౌరవం ఉందని నా గురించి ఊరి ప్రజలను పూర్తి వివరాలు అడిగి వాస్తవాలు రాయలని పత్రికల వారిని కోరుకుంటున్నానని తెలిపారు..

## దళితుల స్మశానాలను సైతం ఆక్రమిస్తున్న అగ్రవర్ణాలు

**దళితుల స్మశానాలను భూములను కాపాడాలి**




గోపవరం మండలం సంద్రపల్లెపంచాయతీ ఎస్ రామాపురం గ్రామ పొలం సర్వేనెంబర్ 1165 లో బుచ్చనపల్లిఎస్సీ కాలనీ పక్కనే తరతరాలుగా ఉన్నటువంటి వారి స్మశానాన్ని సైతం అగ్రవర్ణాల బలంతో బీసీలుదౌర్జన్యంగా వాము దొడ్లు వేసుకుంటూ అక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని అంతేకాకుండా ఎస్సీల పొలానికి వెనక భాగాన ఉన్న వారి పొలాలకు వీరి స్మశానంలో నుండి భూముల నుండి దారి ఇవ్వాలని వీరిని భయభ్రాంతులకు గురిచేస్తూ దౌర్జన్యం చేస్తున్నారని అన్యాయంగా దళితుల జోలికి వచ్చి వారి భూములను ఆక్రమించాలని చూసిన సహించేది లేదని కమ్యూనిస్టు నాయకులు నాగదాసరి ఇమ్మానియేల్ బిఎస్పీ బద్వేల్ అధ్యక్షులు గౌస్ పీర్ పూలే అంబేద్కర్ రాజాధికార ఆశయ సాధన సమితి అధ్యక్షులు పిచ్చయ్య దళిత నాయకులు మురళి తెలిపారు శుక్రవారం ప్రజా సంఘాలు మీడియా ఆధ్వర్యంలో ఎస్సీల స్మశానం పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల పొలాలకు ముందు ఎస్సీల పొలాలు స్మశానం ఉందన్న అక్కసుతో వారి పొలాల్లోకి దారి ఉన్నప్పటికీ కక్షపూరితంగా దళితులపై దౌర్జన్యం చేస్తూ వీరి స్మశానంలో నుంచి వీరి పొలాల నుంచి దారి కావాలని వీరిని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని వారు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు న్యాయం జరగాలని ఉద్దేశంతో వాలెంటరు వ్యవస్థను ఏర్పాటు చేస్తే వాలంటరీ మౌనిక పేదలకు అన్యాయం జరిగే విధంగా ప్రవర్తించడం సమంజసం కాదని ఎలాంటి ఆధారాలు లేకుండా వాలంటరీ మౌనిక వారి చిన్నాన్న పెదనాన్న భూములు ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్న వాటిపైన రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వకపోగా దళితులు వారి స్మశానం వద్ద ఉన్నటువంటి ఐదు సెంట్ల 10 సెంట్లు గత 30 ఏళ్లుగా సాగు చేసుకున్నటువంటి భూమి లో రెవిన్యూ బోర్డు పెట్టించడం సమంజసం కాదన్నారు దళితుల వారి పొలంలో వారు పనిచేసుకుంటుండగా వారిపై దౌర్జన్యాలకు దిగడం వీరు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టిన పోలీసులు కూడా దళితుల వ్యతిరేకంగా వ్యవహరించడం సమంజసం కాదని వారి పేర్కొన్నారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు న్యాయం జరిగే విధంగా సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజాసంఘాలను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బాధితులు ఈశ్వరయ్య చెన్నమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు

## చంద్రబాబు విడుదలకై మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

నూజివీడు, సెప్టెంబర్ 15, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపుతో అక్రమంగా అరెస్టు చేసిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును త్వరితగతిన విడుదల అవ్వాలని కోరుతూ నూజివీడు పట్టణంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు హాజరై ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల అవ్వాలని రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాసంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేసే విధంగా రాష్ట్రం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

# ఉమ్మడి శత్రువు వైసీపీపైనే మా పోరాటం

**టిక్కెట్టు ఎవరికిచ్చినా అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం**
**విలేకరుల సమావేశంలో ఎస్సీవీ నాయుడు**

ప్రజాపాలన (శ్రీకాళహస్తి – ప్రతినిధి): టీడీపీ,జనసేన,కలిసొస్తే కమ్యూనిస్ట్ పార్టీల ఉమ్మడి శత్రువు వైసీపీపైనే మా పోరాటం అని,టిక్కెట్టు ఎవరికిచ్చినా అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు.ఆయన తన నివాసంలో విలేకరుల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులో అరెస్టు చేయడం భాదాకరం అన్నారు.అయితే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజమండ్రి జైలులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును కలిసి వచ్చే ఎన్నికల్లో టీడీపీతో కలిసి పోటీ చేస్తామని ప్రకటించం పట్ల పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కొంత మంది కమ్యూనిస్ట్ పార్టీలు కూడా టీడీపీకి మద్దతు ఇచ్చే అవకాశం ఉందని,వారిని కూడా స్వాగతించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర నిర్వేదానికి గురైయ్యారని విచారం వ్యక్తం చేశారు.అదే చంద్ర బాబు నాయుడు ఒక విజన్ వున్న నాయకుడని,చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును జాతీయ స్థాయిలో మమత బెనర్జీ వంటి వారు ఖండించారని గుర్తు చేశారు.ఇది కేవలం జగన్ మోహన్ రెడ్డి కక్షసాధింపు చర్యగా అభివర్ణించారు.ఒక్క ఛాన్స్ పేరుతో మునుపెన్నడూ లేని రీతిలో మెజార్టీ ఓట్ల మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు దోచుకోవడం,దాచుకొవడంపై శ్రద్ద చూపించారు తప్ప అభివృద్ధిని విస్మరించారని ఎద్దేవా చేశారు.వచ్చే ఎన్నికల్లో తమ ఉమ్మడి శత్రువు వైసీపీని ఓడించి టీడీపీని అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేస్తున్నామన్నా రు .బీజేపీ కలిసివచ్చినా ,ఎమ్మెల్యే టిక్కెట్టు తనకు,లేదా సుధీర్ రెడ్డికి కేటాయించినా,లేక టీడీపీ పొత్తులో వుండే పార్టీలకు కేటాయించినా అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు.అనంతరం తిరుపతి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష కూడా వైసీపీ పైశాచికానందంపై నిరసన గళం వినిపించారు.ఈ సమావేశంలో నారాయణ యాదవ్,గోగినేని భాస్కర నాయుడు,హరిబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా**

ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి ప్రతినిధి :రాజమండ్రి సెంట్రల్ జైలులో మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని పరామర్శించి, రానున్న ఎన్నికల్లో జనసేన మరియు టీడీపీ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాం అని ప్రకటించిన జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా తెలిపారు. ఈ రాష్ట్రంలో వైసీపీ అరాచక, అవినీతి పాలన అంతమొందించాలంటే అన్ని పార్టీలు కలిసి పోటీ చేసి వ్యతిరేకత ఓటు చీలకుండా వైసీపీ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధఃపాతాళానికి వెల్లెట్టు చెయ్యాలని పవన్ కళ్యాణ్ గారు వేసిన వ్యూహంతో కంగుతిన్న జగన్ రెడ్డి మరియు వైసీపీ మంత్రులు ఎమ్మెల్యేలు పవన్ కళ్యాణ్ గారి పైన చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మండి పడ్డారు.ఎటువంటి స్వార్థం లేకుండా , రాజకీయాలు చూడకుండా కష్ట కాలంలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు గారి కుటుంబానికి, టీడీపీ క్షేత్ర స్థాయి కార్యకర్తలకు బరోసా ఇచ్చే విధంగా ఉధార మనస్తత్వంతో పవన్ కళ్యాణ్ గారు నిలవడాన్ని చూసి ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ గారి వ్యూహాలను, నిర్ణయాలను క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళి ఆయన నాయకత్వం ప్రజలకి అందించేలా పని చేస్తామని తెలిపారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో మొదటగా ఓడిపోయే వైసీపీ ఎమ్మెల్యే అవుతామనే భయంతో స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని, నియోజకవర్గంలో ఉన్న కంపెనీలు, ఫ్యాక్టరీలు , వ్యాపారస్తుల దగ్గర ప్యాకేజీలు తీసుకోవడంలో ఎమ్మెల్యే ఎక్స్పర్ట్ అయ్యాడని వినుత గారు మండిపడ్డారు. ఈయన పవన్ కళ్యాణ్ పై ప్యాకేజ్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని, అధికారంలో ఉన్నారు కాబట్టి దమ్ముంటే నిరూపించాలని మండిపడ్డారు.నియోజకవర్గంలో పెద్ద బందిపోటులా వ్యవరిస్తున్న ఎమ్మెల్యే కి ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు.

# వెలుగులు విరజిమ్మనున్న వెంకటగిరి

**ఎంపీ మద్దిల గురుమూర్తి కృషి పట్టణానికి సెంట్రల్ లైటింగ్ తో మరింత శోభ**





Notice Inviting Tender
(National Competitive Bidding through e-Tendering mode only)

The National Highways Authority of India (NHAI) hereby invite bids through e-tendering from experienced firms/ organizations for Providing New Median Highway Lighting Supply Erection Testing Installation and Commission (SETIC) at Venkatagiri Municipal location in NH-565 stretch from Km 480.690 to Km 483.140 (Total Length: 2.450 Km) at Penchalakona - Yerpedu section of NH-565 in the State of Andhra Pradesh.

1. The National Highways Authority of India (NHAI) hereby invite bids through "e-tendering mode" from experienced firms/organizations (hereinafter referred to as the "Bidders") to bid for the works detailed in the table as mentioned below from the eligible bidders, excluding those firms who have been declared as non-performing by NHAI or the firms those are black listed/debarred for specified period by NHAI.

| Sl. No | Section | NH-No. | Length (in km.) | State | Estimated Cost (in Rs.) |
|---|---|---|---|---|---|
| 1. | Providing New Median Highway Lighting Supply Erection Testing Installation and Commission (SETIC) at Venkatagiri Municipal location in NH-565 stretch from Km 480.690 to Km 483.140 (Total Length: 2.450 Km) at Penchalakona - Yerpedu section of NH-565 in the State of Andhra Pradesh. | 565 | 2.450 Km | Andhra Pradesh | Rs. 1,41,69,341/- (Excluding GST) |

1.1 The preliminary requirements (detailed requirements are given in the Bid Document) of bidding firm / contractor for above packages are mentioned as under: -

| Bid Security (Rs.) | Average Turn-over during last 3 years (Rs.)(Cr.) | Work of similar nature during last 7 years (Rs.) (Cr.) | Time for completion |
|---|---|---|---|
| Rs. 2,83,400/- | Rs. 0.43 Crore | Single work of Rs. 1.14 Crore. or Two works of Rs. 0.71 Crore. or Three works of Rs. 0.57 Crore. | 3 Months |

2. Bidding is open to all eligible bidders under single stage e-tender wizards system bidding procedure.
3. The currency of the contract shall be only in Indian Currency.

ప్రజాపాలన న్యూస్ ( శ్రీకాళహస్తి ప్రతినిధి ) :వెంకటగిరి పట్టణం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి-565 పై 2.450 కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేసేందుకు నేషనల్ హైవే అథారిటీస్ టెండర్లు ఆహ్వానించింది. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక శ్రద్ద, కృషితో రూ.1,41 కోట్ల నిధులను వెంకటగిరి మునిసిపాలిటీ పరిధిలో గల ఈ జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ అనుమతులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా కిమీ 480.690 నుండి కిమీ 483.140 వరకు "న్యూ మీడియన్ హైవే లైటింగ్" కోసం నిధులు మంజూరు చేస్తూ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీసర్ పనులు చేపట్టేందుకు టెండర్లు ఆహ్వానించారు. ఇదివరకే వెంకటగిరి పట్టణంలో ఎంపీ మద్దిల గురుమూర్తి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు చేసి ఎల్ఈడి కాంతులు నింపిన విషయం విదితమే.ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ స్థానిక నియోజకవర్గ ఇంచార్జి మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచన మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి సహకారంతో వెంకటగిరి మునిసిపాలిటీలో ఈ రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు పలు మార్లు కేంద్ర మంత్రి గడ్కరీకి విన్నవించామన్నారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో పట్టణ సుందరీకరణ తోపాటుగా రోడ్డు ప్రమాదాల నివారించవచ్చుని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు. ప్రస్తుతం ఈ పనులు చేపట్టేందుకు సహకరించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ గురుమూర్తి ధన్యవాదాలు తెలియజేసారు.

# విజయం పై దింపుడు కల్లం ఆశతో ప్రధాని మోదీ

**పీసీసీ కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి**



తిరుపతి జిల్లా, పాకాల, సెప్టెంబర్ 15 (ప్రజాపాలన న్యూస్): రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విజయం పై ప్రధాని మోదీ దింపుడు కళ్ళం ఆశతో ఉన్నారని పీసీసీ కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి ఎద్దేవా చేసారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ త్వరలో జరుగనున్న 5 రాష్ట్రాల ఎన్నికలను పార్లమెంట్ ఎన్నికల వరకూ నోటిఫికేషన్ లను రాకుండా ఆపేసి ఒకేసారి జమిలి ఎన్నికలు జరపాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని అందుకే ప్రధాని మోదీ ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల నోటిఫికేషన్ రాకుండా కుట్రలు చేస్తున్నారని కానీ ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం తథ్యం. బీజేపీ ఓటమి తప్పదని స్పష్టం చేశారు. మణిపూర్ ఘటన, దళిత మైనార్టీ, బీసీలపై దాడులు, పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడం ప్రజలు గమనిస్తున్నారని ఓటుతోనే బీజేపీ-ఆర్ఎస్ఎస్ ల కుటిల రాజకీయాలకు అంతం పలకనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణ కొరకై మట్టి వినాయక విగ్రహాలని పూజిద్దాం: యువ సమాజ్ నిర్మాణ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు తాలిక్కాల్ వెంకటేశ్వర్లు



ప్రజాపాలన న్యూస్ ( శ్రీకాళహస్తి ప్రతినిధి): యువ సమాజ్ నిర్మాణ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులైన ఫౌండర్ డాక్టర్ గానుగపెంట రమేష్ , సంస్థ రాష్ట్ర అధ్యక్షులు తాలిక్కాల్ వెంకటేశ్వర్లు వారి ఆధ్వర్యంలో పర్యావరణ రక్షణ కొరకై 500కు పైగా మట్టి వినాయక విగ్రహాలను ఆ సంస్థ సభ్యులచే గ్రామాలలో ఉన్న ప్రజలకు అందరికీ పర్యావరణ రక్షణ కొరకు రసాయనాలతో కలుషితమైన బొమ్మలను కాకుండా మట్టి వినాయక విగ్రహాల ప్రతిమలు మాత్రమే పూజిద్దాం అని అవగాహన కల్పిస్తూ మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు.అలాగే అందరికీ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## పాకాల మండల వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ కన్వీనర్ గా వి.గోపిని ఎన్నుకున్నందుకు సర్పంచ్ జగన్నాథం రెడ్డి హర్షం



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 15 (మాస్టర్ కి టీవీ): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాకాల మండలం ఎస్సీ సెల్ కన్వీనర్ గా సామి రెడ్డి పల్లి పంచాయతీ కి చెందిన వి.గోపి ని ప్రకటించినందుకు గాను తుడా చైర్మన్, వైఎస్ఆర్సిపి చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సామిరెడ్డిపల్లి సర్పంచ్ జగన్నాథం రెడ్డి కలిసి పూల బొకే అందించి దుశ్యలవతో సత్కరించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామిరెడ్డిపల్లి సర్పంచ్ జగన్నాథం రెడ్డి మాట్లాడుతూ తమ పంచాయతీకి చెందిన వి గోపిని పాకాల మండల ఎస్సీ సెల్ కన్వీనర్ గా మోహితి రెడ్డి ప్రకటించినందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు. గోపి మాట్లాడుతూ పాకాల మండలం వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ కన్వీనర్ గా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎస్సీ సెల్ కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నకు మోహిత్ రెడ్డి అన్నకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, హరి ప్రకాష్, రమేష్, గోవిందస్వామి, జనార్ధన్, మురళీ, సిద్దయ్య, దొరస్వామి, రాజు, గంగయ్య, శ్రీను, గోపి, వినాయక తదితరులు పాల్గొన్నారు..

## ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్ కార్యక్రమం



ప్రజాపాలన న్యూస్. శ్రీకాళహస్తి ప్రతినిధి : ఏర్పేడు మండలంలోని జడ్పీహెచ్ఎస్ బండారుపల్లిలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేట్ మోగరాల తులసి రామిరెడ్డి కెరియర్ గైడెన్స్ కార్యక్రమాలు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి ప్రధాన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ పలు కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడానికి ఎంతగానో కృషి చేస్తుందని అధ్యాపకులు ప్రధాన ఉపాధ్యాయులు కొనియాడడం జరిగింది ఈ ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యత తీసుకున్నటువంటి ఏర్పేడు మండల కోఆర్డినేట్ జి శిరీష ప్రతి విద్యార్థినీ విద్యార్థి పదవ తరగతి బాగా చదివి పరీక్షలు రాసి ఉన్నత చదువులు చదవాలని అందుకు అన్ని విధాలుగా ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ సహకారం ఉంటుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కోఆర్డినేట్ వెంకటేష్ సురేష్ పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ఆనందపురం పూల మార్కెట్లో తూనికలు అధికారులు తనిఖీలు



భీమిలి ప్రజా పాలన ప్రతినిధి సెప్టెంబర్ 15: ఆనందపురం మండలం వేములవలన మహాత్మా గాంధీ తూనికలు కొలతల శాఖ అధికారులు మనోహర్ వారి ఆదేశాలు మేరకు తనిఖీలను మార్కెట్లో ముమ్మరంగా తనికులు చేశారు మార్కెట్లో వినియోగిస్తున్న తూనికలు రైతులు జరుగుతున్న మోసాలను గుర్తించి నాలుగు కేసులు నమోదు చేశారు తనిఖీలలో భాగంగా మార్కెట్ అంతా జల్లెడ పట్టారు ఈ తనిఖీల కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్వి రమణమూర్తి, చిన్నమ్మ ,ఉమా సుందరి, సిబ్బంది పాల్గొన్నారు.



# అప్డేట్ రివీల్ చేసిన దేవిశ్రీ ప్రసాద్



మన టాలీవుడ్ లో ఉన్న టాప్ మోస్ట్ సంగీత దర్శకుల్లో రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కూడా ఒకరు. మరి దేవి ఇప్పుడు పలు భారీ చిత్రాలు పాన్ ఇండియా వైడ్ గా చేస్తున్న సంగతి తెలిసిందే. మరి లేటెస్ట్ గా నిన్న రాత్రి దేవిశ్రీ ప్రసాద్ పెట్టిన ఓ పోస్ట్ అయితే మంచి ఎగ్జైట్మెంట్ గా కూడా మారింది. మరి దీనితో అయితే అది పుష్ప 2 కోసం ఏమన్నా మ్యూజికల్ అప్డేట్ ఇస్తున్నాడా అనేది ఆసక్తిగా మారగా ఇపుడు ఫైనల్ గా ఆ అప్డేట్ ఏంటి అనేది దేవిశ్రీ ప్రసాద్ రివీల్ చేసేసాడు.అయితే ఇది పుష్ప 2 కి సంబంధించి అప్డేట్ అయితే కాదు. తాను ఇది వరకే ఇచ్చిన ఎన్నో కాన్సెర్ట్ లాంటి ఓ గ్రాండ్ కచేరీని లండన్ లో ప్లాన్ చేస్తుండగా దానికి సంబంధించిన అప్డేట్ అయితే తాను అందించాడు. డీఎస్పీ లైవ్ ఇన్ లండన్ అంటూ తెలుగు మరియు తమిళ్ రెండు భాషల్లో కూడా తాను చేస్తున్నట్టుగా తెలిపాడు. దీనితో బ్యాక్ టు బ్యాక్ కాన్సెర్ట్ లు చేస్తున్నట్టుగా డీఎస్పీ ఈ క్రేజీ అప్డేట్ అయితే అందించాడు.

# వినాయకచవితి టూ దసరా.. సినిమాల జాతర!




చిత్ర పరిశ్రమలో ప్రతి ఏడాది వందలాది సినిమాలు ప్రేక్షకుల ముందుకి వస్తూ ఉంటాయి. వీటిలో మెజారిటీ సినిమాలు మెప్పించలేక చతికిలబడతాయి. అయితే కొన్ని చిన్న సినిమాలు కూడా మౌత్ టాక్ తో అద్భుతమైన రెస్పాన్స్ ని సొంతం చేసుకోవడంతో పాటు బ్లాక్ బస్టర్ కలెక్షన్స్ ని రాబడతాయి. ఈ ఏడాదిలో చూసుకుంటే చిన్న సినిమాలైన బలగం, బేబీ, సామజవరగమన సినిమాలు సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకొని కలెక్షన్స్ సునామీ సృష్టించాయి. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులని మెప్పించలేకపోయాయి. ఏజెంట్, భోళా శంకర్, శాకుంతలం లాంటి సినిమాల రిసల్ట్ ఏంటనేది అందరికి తెలిసిందే. దీనిని బట్టి ప్రేక్షకాదరణ పొందడానికి సినిమా బడ్జెట్ తో సంబంధం లేదు. కథ నచ్చితే నెత్తిన పెట్టుకుంటారని ఈ ఫలితాలే నిరూపిస్తున్నాయి. అలాగే వినాయక చవితి సీజన్ మొదలుకొని దసరా వరకు ఒకే డేట్ లో మూడు కంటే ఎక్కువ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. సెప్టెంబర్ 15న ఏకంగా నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుకి వస్తున్నాయి. విశాల్ హీరోగా తెరకెక్కిన మార్క్ ఆంటోనీ పాన్ ఇండియా మూవీగా థియేటర్స్ లోకి వస్తోంది. రవితేజ నిర్మించిన ఛాంగురే బంగారు రాజా మూవీ కూడా ప్రేక్షకాదరణ కోసం అదృష్టం పరీక్షించుకుంటుంది. వీటితో పాటుగా రామన్న యూత్, సోదర సోదరీమణులారా అనే రెండు చిన్న సినిమాలు కూడా రిలీజ్ అవుతున్నాయి. సెప్టెంబర్ 28న రామ్ పోతినేని, బోయపాటి కాంబోలో తెరకెక్కుతోన్న స్కంద థియేటర్ లోకి వస్తోంది. అలాగే లారెన్స్ హీరోగా తెరకెక్కిన డబ్బింగ్ మూవీ చంద్రముఖి 2 కూడా రిలీజ్ కి సిద్ధమైంది. కంగనా రనౌత్ ఈ చిత్రంలో టైటిల్ రోల్ పోషిస్తుంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెద కాపు 1 సెప్టెంబర్ 29న రిలీజ్ కాబోతోంది. ఈ చిత్రంపై అంచనాలు భారీగానే ఉన్నాయి. అక్టోబర్ 6న కిరణ్ సబ్బవరం రూల్స్ రంజాన్ మూవీ రిలీజ్ కాబోతోంది. అలాగే స్వాతి, నవీన్ చంద్ర కాంబోలో తెరకెక్కిన మంత్ ఆఫ్ మందు మూవీ కూడా అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. వీటి తర్వాత దసరా కానుకగా అక్టోబర్ 19న బాలకృష్ణ భగవంత్ కేసరి మూవీ థియేటర్స్ లోకి రాబోతోంది. అదే రోజు ఇళయదళపతి విజయ్ లియో మూవీ పాన్ ఇండియా లెవల్ లో రిలీజ్ కానుంది. శివరాజ్ కుమార్ హీరోగా తెరకెక్కుతోన్న ఘోస్ట్ మూవీ కూడా పాన్ ఇండియా లెవల్ లో రిలీజ్ అవ్వనుంది. మాస్ మహారాజ్ రవితేజ చేస్తోన్న బయోపిక్ మూవీ టైగర్ నాగేశ్వరరావు అక్టోబర్ 20న పాన్ ఇండియా లెవల్ లో రిలీజ్ కి సిద్ధమవుతోంది.

# "మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి" పై శివ కార్తికేయన్ రివ్యూ




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి హీరోగా స్టార్ హీరోయిన్ టాలీవుడ్ కి స్వీటీ అయినటువంటి అనుష్క హీరోయిన్ గా దర్శకుడు మహేష్ బాబు తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రం "మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి". మరి ఈ చిత్రం రిలీజ్ అయ్యిన మొదటి రోజు నుంచి మంచి మౌత్ టాక్ ని తెచ్చుకుని మంచి వసూళ్ళని తెలుగు స్టేట్స్ సహా యూఎస్ మార్కెట్ లో కూడా రాబట్టింది.అయితే ఈ చిత్రాన్ని తమిళ్ నుంచి యంగ్ హీరో శివ కార్తికేయన్ చూసిన తరువాత తన రెస్పాన్స్ ని పోస్ట్ చేయడం ఆసక్తిగా మారింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి చూసి తాను ఎంతగానో ఎంజాయ్ చేశాను అని నవీన్ మరియు అనుష్క లకు కంగ్రాట్స్ చెప్తూ తమ ఇద్దరినీ ఒకే స్క్రీన్ పై చూడడం ఎంతో ఆనందంగా అనిపించింది అని అలాగే చిత్ర యూనిట్ అందరికీ కంగ్రాట్స్ చెప్పాడు. దీనితో నవీన్ తన ఫేవరెట్ హీరో శివకార్తికేయన్ గారికి నా సినిమా నచ్చడం ఎంతో ఆనందంగా ఉందని మీ జర్నీ చూసి నేను ఎంతో ఇన్స్పైర్ అయ్యాను అని మావీరన్ నుంచి మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి కి రివ్యూ రావడం ఆనందంగా ఉందని నవీన్ తెలిపి తన ఎగ్జైట్మెంట్ ని కనబరిచాడు.

# రెడ్ కార్డులు వాళ్లను ఏం చెయ్యలేవు!



కోలీవుడ్ స్టార్ హీరోలు ధనుష్..విశాల్..శింబు..అధర్వలకు నిర్మాతల మండలి రెడ్ కార్డు జారీ చేసిన సంగతి తెలిసిందే. అంటే తమిళనాట ఏ సినిమాల్లో నటించడానికి వీలు లేకుండా అదేశాలు ఇచ్చింది. నిర్మాతల్ని ఇబ్బంది పెట్టారు..వాళ్ల కారణంగా నష్టాలు బారిన పడల్సి వచ్చింది అన్న కారణం సహా నిధుల దుర్వినియోగం అయ్యాయి అన్న అభియోగంపై విశాల్ పైనా ప్రత్యేకంగా వేటు వేసారు. ఈ నలుగురు హీరోలపై కామన్ గా నిర్మాతల్ని ఇబ్బందులకు గురి చేస్తారు అన్నది నిర్మాత మండలి భావించింది. ఈ నేపథ్యంలో అన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని వేటు వేసింది. మరి ఈ రెడ్ కార్డులు వాళ్లని అపగలవా? లేదా? అన్నది ఆసక్తికరం. ఈ నలుగురు కూడా స్టార్ హీరోలు. వాళ్ల ఇమేజ్ తో సినిమాకి కోట్లలో వ్యాపారం జరుగుతుంది. ఎవరికి వారికి సొంతంగా నిర్మాణ సంస్థలు కూడా ఉన్నాయి. అవసరం అనుకుంటే వాళ్ల సినిమాలు వాళ్లే నిర్మించుకుంటారు. డైరెక్ట్ చేసుకోగలరు. వాళ్ల బ్రాండ్ తో వేరే నిర్మాతలతో తమ సంస్థల్లో పెట్టుబడులు పెట్టించగలరు. ధనుష్ ఏకంగా పాన్ ఇండియా హీరో. బాలీవుడ్ నిర్మాణ సంస్థలే అతనితో సినిమాలు చేయడానికి రెడీగా ఉన్నాయి. విశాల్..శింబు లాంటి నటులతో తెలుగు నిర్మాతలు సినిమాలు చేస్తారు. ఇలా ఇంత బ్యాకప్ ఉన్న నటుల్ని రెడ్ కార్డులు ఏమీ చేయలేవు అని అదే పరిశ్రమ నుంచి గట్టిగా వినిపిస్తోన్న మాట. హీరోలకు ఇలాంటి రెడ్ కార్డులు జారీ చేయడం అక్కడ కొత్తేం కాదు. గతంలోనూ పలువురు నటీనటులు..హీరోలకు ఇలాంటి కార్డులు జారీ అయ్యాయి. కానీ అవి పూర్తి స్థాయిలో పనిచేయలేదు. నిర్మాతల మండలి నిబంధన ప్రకారం నాలుగైదు సార్లు పిర్యాదులొస్తే జారీ చేయడం తప్ప ఎన్నడు అది పూర్తి స్థాయిలో ఆచరణలోకి రాలేదని వినిపిస్తోంది. ఇండస్ట్రీకి కొత్తగా వచ్చే నటుల విషయంలో ఇలాంటివి పనిచేస్తాయి తప్ప స్టార్ హీరోల్ని ఈ కార్డులు ఏమీ చేయలేవని వినిపిస్తుంది.

# విక్రమ్ "తంగళాన్" కి అప్పటి నుంచి స్టార్ట్.!




తమిళ విలక్షణ నటుడు చియాన్ విక్రమ్ హీరోగా మాళవిక మోహనన్ హీరోయిన్ గా దర్శకుడు పా రంజిత్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం "తంగళాన్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ ఆస్కార్ లెవెల్ సినిమా అని గ్లోబల్ ఆడియెన్స్ ని కదిలించేలా ఉంటుంది అని కాన్ఫిడెంట్ గా ఉండగా ఇప్పుడు సినిమా పనులు అయితే తుది దశకు చేరుకుంటుంది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాకి అయితే అసలు పనులు నవంబర్ నుంచి స్టార్ట్ చేయనున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది. ఈ నవంబర్ నుంచి అయితే మేకర్స్ సినిమా వరుస అప్డేట్స్ ని అందించడం స్టార్ట్ చేస్తారట. సో సంక్రాంతి రిలీజ్ కి అయితే ఈ సినిమాని ఎట్టి పరిస్థితుల్లో తీసుకొచ్చేలా ఉన్నారని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి స్టూడియో గ్రీన్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తుండగా జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నాడు.

# ఛాంగురే బంగారు రాజా.. మాస్ రాజా టీమ్ పాజిటివ్ వైబ్




మాస్ మహారాజ్ రవితేజ ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే ఈ మధ్యకాలంలో రవితేజ టీం వర్క్ అనే బ్యానర్ స్టార్ట్ చేసి నిర్మాతగా బడ్జెట్ సినిమాలు చేస్తున్నారు. కొత్త దర్శకులకి అవకాశం ఇస్తున్నారు. ఈ బ్యానర్ లో రవితేజ మట్టికుస్తి సినిమాకి నిర్మాణ భాగస్వామిగా ఉన్నారు. తాజాగా తెలుగులో సతీష్ వర్మ దర్శకత్వంలో ఛాంగురే బంగారు రాజా మూవీ చేశారు. కార్తిక్ రత్నం, సత్య, రవిబాబు లీడ్ రోల్ లో ఈ మూవీ తెరకెక్కింది. క్రైమ్, కామెడీ జోనర్ లో అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. రవితేజ తన బ్యానర్ లో కొత్త దర్శకులకి అవకాశం ఇవ్వనున్నట్లు ఈ సినిమాతోనే చెప్పారు. హీరోగా రవితేజ చాలా మంది కొత్త దర్శకులని టాలీవుడ్ కి పరిచయం చేశారు. ఇప్పుడు నిర్మాతగా కూడా అదే దిశగా అడుగులు వేస్తూ ఉండటం విశేషం. కేరాఫ్ కంచరపాలెం సినిమాలో చైల్డ్ యాక్టర్ గా చేసిన నిత్య శ్రీ, షార్ట్ ఫిలిమ్స్ తో గుర్తింపు తెచ్చుకున్న కుషిత కళ్లపు లీడ్ హీరోయిన్స్ గా పరిచయం అవుతున్నారు. పలు హిట్ సినిమాలకి అసిస్టెంట్ డైరెక్టర్ గా చేసిన సతీష్ వర్మ ఈ చిత్రంతో దర్శకుడిగా ప్రూవ్ చేసుకోవడానికి రెడీ అవుతన్నాడు. టాలెంటెడ్ యాక్టర్ గా పేరు తెచ్చుకున్న కార్తిక్ రత్నంకి కూడా ఛాంగురే బంగారు రాజా సినిమాతో కమర్షియల్ బ్రేక్ వచ్చే అవకాశం ఉందని ట్రైలర్ చూస్తుంటే తెలుస్తోంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్, సినిమాటోగ్రాఫర్ గా కూడా కొత్తవాళ్లే ఈ సినిమాతో పరిచయం అవుతూ ఉండటం విశేషం. రవితేజ కొత్త వాళ్ళ మీద బడ్జెట్ కూడా ఎక్కువగానే పెట్టి ఛాంగురే బంగారు రాజా సినిమా చేసాడని ట్రైలర్ చూస్తుంటే అర్ధమవుతోంది. ప్రొడక్షన్ వేల్యూస్ రిచ్ గా ఉండటం. అలాగే ఎంటర్టైన్మెంట్ ఫుల్ గా ఉండటం మూవీపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేస్తోంది. కచ్చితంగా ప్రేక్షకులకి రీచ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మరి ఈ రోజు థియేటర్స్ లోకి వచ్చిన ఈ మూవీ ఎలాంటి సక్సెస్ అందుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరం గా మారింది. ఫ్రేమ్ బై ఫ్రేమ్ ఈ సినిమాకి రవితేజతో పాటు నిర్మాణ భాగస్వామిగా ఉంది. మరి వీరందరి ప్రయత్నాన్నికి ప్రేక్షకులు ఎలాంటి రిజల్ట్ ఇస్తారో చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.